ప్రజాశక్తి
శుక్రవారం 5 సెప్టెంబరు 2025
5
శ్రీకాకుళం

రాష్ట్ర, జిల్లాస్థాయిలో స్వచ్ఛ అవార్డులకు ఎంపిక

ప్రజాశక్తి - శ్రీకాకుళం

రాష్ట్ర, జిల్లాస్థాయిలో స్వచ్ఛాంధ్ర-2025 కోసం ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మున్సిపాల్టీలు, గ్రామ పంచాయతీలు, వసతిగృహాలు, ఆస్పత్రులు, బస్టాండ్లు, రైతు బజార్లు, పరిశ్రమలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు తదితర సంస్థల్లో స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిని నింపేందుకు అవార్డులను రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం స్వచ్ఛంద నివేదిక, శాఖాపరమైన నివేదిక, థర్డ్ పార్టీ నివేదికల ద్వారా పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

కాకరాపల్లి పవర్‌ప్లాంట్ వద్ద జలమయమైన పంట పొలాలు

పోర్టు రోడ్డు నిర్మాణం... పంట ముంచింది

రైతులు ముందుగానే హెచ్చరించినా పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - సంతబొమ్మాళి

అల్పపీడనం ప్రభావంతో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మండలంలోని వందలాది ఎకరాల వరి పంట పొలాలు నీట మునిగాయి. మూలపేట పోర్టు నుంచి టెక్కలి వరకు నిర్మిస్తున్న రహదారి మార్గం, దండుగోపాలపురం వరకు నిర్మిస్తున్న రైల్వే మార్గం నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. రోడ్డు, రైల్వే మార్గాలు నిర్మిస్తున్న పోర్టు అధికారులు మాత్రం వరద నీరు వెళ్లేందుకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. తాత్కాలికంగా ఒకటో, రెండో చోట్ల పైపుల ద్వారా కల్వర్టులు ఏర్పాటు చేసి వదిలేశారు. దీంతో గరీబుల గెడ్డ ద్వారా ఎగువ నుంచి వచ్చిన వరద ఉధృతికి కాకరాపల్లి, గొదలాం, బోరుభద్ర, వడ్డివాడ, మేఘవరం, మరువాడ, వడ్డితాండ్ర, కోటపాడు, ఆకాశలక్కవరం, కేలింగుడు, మూలపేట, నౌపడ పంచాయతీల్లోని పొలాలు ముంపునకు గురయ్యాయి. ఎగువ నుంచి వచ్చిన వరద నీరు పొలాల్లోని కాలువల ద్వారా నౌపడ మీదుగా సీతానగరం గడ్డ నుంచి సముద్రంలోకి వెళ్లేది. నీటి ప్రవాహానికి అడ్డంగా గ్రావెల్ వేసి రోడ్ల నిర్మాణం చేపడుతుండడంతో కాకరాపల్లి పవర్‌ప్లాంట్ పరిసర ప్రాంతాలు మొత్తం గత రెండు రోజులుగా ముంపులోనే ఉంది.

పోర్టు రోడ్డు నిర్మాణం చేపడుతున్నప్పుడే ఈ ప్రాంత రైతులు టెక్కలి ఆర్‌డిఒకు పలుమార్లు వినతిపత్రం ఇచ్చి తమ సమస్యను వివరించారు. పోర్టు అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని ఆర్‌డిఒ చెప్పినా, ఇప్పటివరకు కల్వర్టులు గానీ అండర్ పాస్ నిర్మాణాలకు గానీ చర్యలు చేపట్టలేదని రైతులు విమర్శిస్తున్నారు. పోర్టు కోసం ఇటీవల తంపరపై నిర్మించిన కొత్త రహదారి కారణంగానే వరద నీరు సముద్రంలో కలవక పంట పొలాల్లోనే నిలిచిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పోర్టు రహదారి లేప్పుడు ఎంత వరద వచ్చినా సముద్రంలో కలిసిపోయేదని, ఇప్పుడు కేవలం అక్కడక్కడా బొండీలు వేసి రోడ్డు నిర్మించడంతో నీటి ప్రవాహం ఆగిపోయి తీవ్ర నష్టాలు వాటిల్లుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తంపర వద్ద వంతెన నిర్మించి భవిష్యత్‌లో వరద నీరు సముద్రంలో కలిసేలా చూడాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

యూరియా కోసం రైతులతో కిక్కిరిసిపోయిన కొత్తపేట ఆర్‌ఎస్‌కె

ఇది యూరియా కొరత కాదా..?

- రైతులతో కిక్కిరిసిపోయిన కొత్తపేట ఆర్‌ఎస్‌కె
- ఒకరికి ఒక బస్తా మాత్రమే పంపిణీ
- అధికారులను నిలదీసిన రైతులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, సరుబుజ్జిలి

యూరియా కొరత లేదంటూ రోజూ వ్యవసాయశాఖ అధికారులు తెగ ప్రకటనలు గుప్పిస్తున్నారు. జిల్లాకు సరిపడా నిల్వలు ఉన్నాయంటూ బుకాయిస్తున్నారు. మరోవైపు సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల మూడో తేదీన నిర్వహించిన విలేకరుల సమావేశంలోనూ యూరియా కొరత లేదంటూ నొక్కి వక్కాణించారు. మరో అడుగు ముందుకేసి రాజకీయాలు చేస్తున్నారంటూ సమస్యను చిన్నదిగా చూపే ప్రయత్నం చేశారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా తీవ్రంగా ఉంది. యూరియా దొరక్క రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇందుకు సరుబుజ్జిలి మండలం కొత్తపేటలో గురువారం యూరియా కోసం రైతులు పడ్డ అగచాట్లే నిదర్శనం. కొత్తపేట రైతుసేవా కేంద్రం పరిధిలోని ఐదు గ్రామాల్లో 1200 ఎకరాలు సాగవుతుంటే, వంద బస్తాల యూరియా మాత్రమే వచ్చింది.

ఎకరాలతో సంబంధం లేకుండా ఒకరికి ఒక బస్తా మాత్రమే ఇస్తామని అధికారులు చెప్పడంతో రైతుల్లో కోపం కట్టలు తెంచుకుంది. గంటల తరబడి క్యూలో ఉంటే ఒక బస్తా ఇస్తారా అంటూ మండిపడ్డారు. మిగతా పొలాలకు ఎరువులు వేయక్కర్లేదా అని అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఒక బస్తా ఎందుకూ చాలదని, ఆ బస్తానూ బ్లాక్‌లో అమ్ముకోండని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి కూటమి నాయకులకు ఎటువంటి అంక్షలు లేకుండా కావాల్సినంత యూరియా ఇస్తున్నారని, తమ దగ్గరకొచ్చేసరికి ఎక్కడ లేని షరతులు పెడుతున్నారంటూ మండిపడ్డారు. తక్కువ మోతాదులో ఎరువులను వేసుకోవాలంటూ వ్యవసాయ అధికారులు సలహా ఇస్తున్నారని, అవసరం లేకుండా యూరియా కొనుగోలు చేసి తామేం చేసుకుంటామని రైతులు ప్రశ్నించారు. నాయకులు, అధికారులు ఎరువుల కొరత లేదని చెప్తున్నారని, అలాంటప్పుడు ఇవ్వడానికి మీకేం ఇబ్బంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ప్రకటనలు మాని, ఇప్పటికైనా రైతులకు అవసరమైన ఎరువులను పూర్తిస్థాయిలో అందించే దిశగా ప్రభుత్వ యంత్రాంగం దృష్టిసారించాలని కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా నలుగురు ఎంపిక

ప్రజాశక్తి - శ్రీకాకుళం, సంతబొమ్మాళి

విజయభారతి

నీరజ

అరుణకుమారి

జనార్ధనరావు

రాష్ట్రస్థాయి ఉద్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు జిల్లా నుంచి నలుగురు ఎంపికయ్యారు. సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జంతుశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న జనార్ధనరావు, మెళియాపుట్టి మండలం నేలబొంతు ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూరవల్లి విజయభారతి, శ్రీకాకుళం నగరం గుజరాతీపేటలోని అంధవరపు వరాహానరసింహం మున్సిపల్ హైస్కూల్ హిందీ ఉపాధ్యాయులు తిమ్మరాజు నీరజ, జి.సిగడాం మండలం బూటుపేట ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కూర్మాన అరుణకుమారి పురస్కారాలకు ఎంపికైన వారిలో ఉన్నారు. ఈనెల ఐదో తేదీన విజయవాడలో నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు.

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు వీరే...

నేడు అంబేద్కర్ ఆడిటోరియంలో సన్మానం

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా పలు కేటగిరీల్లో 60 మందిని ఎంపిక చేసినట్లు జిల్లా ఇన్‌ఛార్జి విద్యాశాఖ అధికారి ఎ.రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌ఎం కేటగిరిలో నలుగురు, స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో 28 మంది, ఎస్‌జిటి కేటగిరీలో 28 మందిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల ఐదో తేదీన నగరంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో ఉదయం ఎనిమిది గంటలకు వీరిని సత్కరించనున్నట్లు తెలిపారు.

హెచ్‌ఎం కేటగిరీలో...

బొడ్డ సీతారాం (బుడంబో), ఎస్.వి ప్రసాదరావు (ఎస్.ఎల్.పురం), అగతమూడి రమేష్ (చినకిత్తలపాడు), సుక్కు దాలయ్య (గులుమూరు).

స్కూల్ అసిస్టెంట్ విభాగంలో...

మార్పు నారాయణమూర్తి (పెద్దతామరాపల్లి), దువ్వాడ శివప్రసాదరావు (పి.ఎం పురం), తళ్లూరు రాధిక (హిరమండలం), కోట తిరుపతిరావు (జి.సిగడాం), బాడాన రాజులు (కోడూరు), మజ్జి కృష్ణారావు (రామకృష్ణాపురం), బొడ్డేపల్లి రామకృష్ణారావు (జయపురం), కాగపు తేజేశ్వరకుమార్ (తోటవూరు), అడప వెంకటశివరామకృష్ణ (కొర్లకోట), మీసాల ప్రపుల్లకుమార్ (మూలపేట), ప్రియావేణుగోపాల్ (మాణిక్యపురం), కురంగి అరుణకుమారి (నందవ), ఎగున్న త్రినాథరావు (కంచిలి), మణిపల్లి రోజా (కొత్తూరు), బెందాళం రత్నం (లకిదాసుపురం), మీరక మురళీప్రకాష్ (పి.కె పాలెం), డి.శ్రీనివాసరావు (మెలియాపుట్టి), పమ్మిన ఉషారాణి (పెద్దపాడు), పులఖండం శ్రీనివాసరావు (అంబవల్లి), కె.వెంకటరావు (బుడుమూరు), సరిపిల్లి సుజాత (గులుమూరు), వమ్మరవల్లి మోతీలాల్ కర్తలపాలెం), నాగల్ల రమేష్ (నందిగాం), ఎం.తోటారావు (మాణిక్యపురం), బెండి ముఖలింగం (పురుషోత్తపురం), బమ్మిడి రాజేశ్వరి (వప్పంగి), శృంగవరపు రమణదొర (తండ్యావలస), బొమ్మాలి అప్పయ్య (అక్కులపేట).

ఎస్‌జిటి విభాగంలో...

శారదా చంద్ర బెహరా (కంచిలి), పొన్నాడ శ్రీదేవి (పాలతగలాం), కోట్ని సాయిరాం (డొంకూరు), కె.రాజనారాయణ (అవలంగి), పి.ప్రభాకరరావు (లోలుగు), కె.సుందరరావు (గెడ్డవూరు), కోడూరు సురేష్‌కుమార్ (గార), తుమ్మల జగదీష్ (జి.సిగడాం), కె.వి.ఎం సత్యనారాయణ (పిల్లలవలస), అంధవరపు రాజేష్ (దిమ్మిలి), కె.చంద్రశేఖరం (ఇడుపురం), గొండు నారాయణరావు (సింహాద్రిపురం), చిన్నబోయిన దుర్గారావు (తామాడ), చిట్టి త్రినాధరావు (గార), దేవదాస్ బెజ్జిపెల్లి (పి.వై.జి పుట్టుగ), జామి వెంకటేశ్వరి (బంటుపల్లి), రెడ్డి ఇందిర (హిరమండలం), పొన్నాడ శ్రీరాంమూర్తి (సోంపేట), దెవిశెట్టి రమేష్ (కోరాడ), పతివాడ రమేష్ (పరపురం), చింతాడ భీమారావు (కొండములగాం), నోలు దేవిక (కొరాడ), గున్న రాజు (లింబిగాం), జల్లు కాశీవిశ్వేశ్వరరావు (లక్కుపురం), జి.ప్రవీణ్‌కుమార్ (తిమడాం), నక్క అప్పయ్య (బసివలస), మూల శ్యామలరావు (సుసరాం), చింతు వాసుదేవరావు (గుండివిల్లుపేట).

42 కేజీల గంజాయి స్వాధీనం

పలాసలో నలుగురు, ఇచ్ఛాపురంలో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - పలాస, ఇచ్ఛాపురం

పలాస, ఇచ్ఛాపురంలో గంజాయిని తరలిస్తూ ఆరుగురు పోలీసులకు పట్టుబడ్డారు. పలాసలో నలుగురి నుంచి 21 కేజీలు, ఇచ్ఛాపురంలో ఇద్దరి నుంచి 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ సూర్యనారాయణ కేసు వివరాలను వెల్లడించారు. ఒడిశా నుంచి కేరళకు గంజాయిని సరఫరా చేసేందుకు ఒడిశాలోని గంజాం జిల్లా తంబరాడకు చెందిన అరబింద్ ఆనంద్, అదే గ్రామానికి చెందిన అభినాష్‌తో పాటు గంజాం జిల్లా కృష్ణచంద్రపూర్‌కు చెందిన ప్రతిమా లిమ్మా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా ద్విచక్ర వాహనంపై 16 కిలోల గంజాయితో పలాస రైల్వేస్టేషన్‌కు రాగా, పోలీసులు ఆ ముగ్గురిని పట్టుకున్నారు. వారిని అరెస్టు చేసి 16 కిలోల గంజాయితో పాటు ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో ఎస్‌ఐ నర్సింహమూర్తి పాల్గొన్నారు.

పలాస రైల్వేస్టేషన్‌లో ఆర్‌పిఎఫ్, జిఆర్ పోలీసుల సంయుక్త తనిఖీల్లో ఐదు కిలోల గంజాయి కలిగి ఉన్న వజ్రపుకొత్తూరు మండలం నువ్వులరేవుకు చెందిన బెహరా కామేశ్వరరావును అరెస్టు చేశారు. ఒడిశాలో గంజాయిని కొనుగోలు చేసి పలాసలో సాధువులకు విక్రయించేందుకు తీసుకురాగా, బ్యాగు తనిఖీ చేయగా పట్టుబడ్డాడు.

ఇచ్ఛాపురం : వివరాలను వెల్లడిస్తున్న సిఐ చిన్నంనాయుడు

ఒడిశా నుంచి గుజరాత్‌కు గంజాయి తరలిస్తున్న ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన సాగర్ బెహరా, మైనర్ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి, వారి నుంచి 21.030 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఇచ్ఛాపురం సిఐ మీసాల చిన్నంనాయడు తెలిపారు. స్థానిక సిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. కవిటి మండలం కొజ్జీరియా ఫ్లైఓవర్ వద్ద ఇచ్ఛాపురం నుంచి కంచిలి వైపు వెళ్తే జాతీయ రహదారిపై తనిఖీల్లో కవిటి పోలీసులకు పట్టుబడ్డారు. వీరి నుంచి 21.030 కేజీల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో కవిటి ఎస్‌ఐ పాల్గొన్నారు.

మహిళలు, పిల్లల రక్షణకు చట్టాలు

శ్రీకాకుళం సిటీ : మహిళలు, పిల్లల రక్షణ కోసం ప్రభుత్వం అనేక పథకాలు, చట్టాలను అమలు చేస్తోందని జిల్లా మహిళా శిశు అభివృద్ధి అధికారి ఐ.విమల అన్నారు. సంకల్ప్ పేరుతో 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అధికారికి, అంగన్‌వాడీ సిబ్బందికి ఈ విషయంపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. వన్ స్టాప్ సెంటర్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, సఖి నివాస్, శక్తి సదన్, 181 మహిళా హెల్ప్‌లైన్, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, ప్రధానమంత్రి మాతృ వందన యోజన వంటి పథకాలపై అవగాహన కల్పించారు. పది రోజుల పాటు బేటీ బచావో బేటీ పడావో, లింగ సమానత్వం, ఉద్యోగ ప్రదేశాల్లో మహిళల భద్రత, చట్టపరమైన అవగాహన, ఉన్నత విద్య ద్వారా సాధికారత, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, కిశోర బాలికల ఆరోగ్య - పోషణ అవగాహన, పోక్సో చట్టంపై అవగాహన వంటి అంశాలను అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి వివరించనున్నట్లు తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదిక నాయకులు

డిఇఒను నియమించాలి

ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదిక డిమాండ్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లా విద్యాశాఖాధికారి పోస్టు ఖాళీ అయి నెల రోజులు గడిచినా, కొత్త డిఇఒను నియమించకపోవడం దారుణమని ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదిక అభిప్రాయపడింది. నగరంలోని ఎన్‌జిఒ హోంలో గురువారం నిర్వహించిన సమావేశంలో పలు ఉపాధ్యాయ సంఘాలకు చెందిన నాయకులు మాట్లాడారు. డిఇఒ నియామకం చేపట్టకపోవడం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కొత్త డిఇఒను నియమించాలని డిమాండ్ చేశారు. పూర్వ జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్యపై కమిటీ విచారణ చేపట్టినా, నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. తిరుమల చైతన్యపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కించడం మాని వెంటనే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఎంత వైభవంగా నిర్వహించుకోవాల్సిన రోజున డిఇఒ లేకుండానే నిర్వహించుకోవడం విచారకరమన్నారు. గురుపూజోత్సవ వేడుకల నిర్వహణ, ఆహ్వానాలు పంపే విషయంలో విద్యాశాఖలో సమన్వయం లేదని, చాలా లోపభూయిష్టంగా ఉందని మండిపడ్డారు. డిఇఒ లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు మజ్జి మదన్ మోహన్, బమ్మిడి శ్రీరామ్మూర్తి, తంగి మురళి, దుప్పల శివరాం ప్రసాద్, సీర రమేష్‌బాబు, చింతాడ దిలీప్, పూజారి హరిప్రసన్న, బోనెల రమేష్, కింజరాపు నూకరాజు, వడమ శరత్, కోలక కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్‌పి గ్రీవెన్స్ రద్దు

ప్రజాశక్తి - పలాస

ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈనెల ఐదో తేదీన ఈద్ మిలాద్ సెలవు రోజు కావడంతో రద్దు చేసినట్లు ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కాశీబుగ్గ పరిసర ప్రాంత ప్రజలు ఈ విషయాన్ని గమనించి వినతులు ఇచ్చేందుకు కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌కు రావద్దని కోరారు.

వృద్ధుని హత్య కేసులో ఎనిమిది మంది అరెస్టు

కాశీబుగ్గ సిఐ సూర్యనారాయణ

ప్రజాశక్తి - పలాస

మండలంలోని కేశుపురంలో చేతబడి నెపంతో వృద్ధుడు ఉంగ రాములు హత్య ఘటనలో ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేశామని కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ తెలిపారు. కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. కేశుపురానికి చెందిన అంబలి తులసీరావు కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎవరో చేతబడి చేశారని భావించి సంతబొమ్మాళి మండలం బోరుభద్రకు చెందిన మంత్రగాడు పొందూరు గణపతి అలియాస్ రెయ్యమ్మ దాసుడును మంగళవారం రాత్రి తీసుకొచ్చి ఇంట్లో పూజలు చేయించారు. ఆయన రాములు ఇంటి వైపు చూపించి ఈ వీధిలో ఉన్న వ్యక్తే చేతబడి చేశాడని చెప్పాడు. దీంతో కోపోద్రిక్తులైన తులసీరావు కుటుంబీకులు, బంధువులు అయిన సరియావల్లి రాజ్ కుమార్, అంబలి తులసీరావు, అంబలి చంద్రశేఖర్, అంబలి భీమారావు, బుడ్డ తేజేశ్వరరావు, బుడ్డ లక్ష్మీకాంతం, కోనారి సూర్యనారాయణ, అంబలి వెంకటలక్ష్మి రాములు ఇంటికి వెళ్లి ఈడ్చుకుంటూ బయటకు తీసుకొచ్చి రాళ్లు, కర్రలతో విచక్షణారహితంగా దాడి చేశారు. రాములు మనవడు చరణ్ కుమార్ ఎంత వారించినా పట్టించుకోకుండా దాడికి పాల్పడ్డారు. బోరుభద్రకు చెందిన రెయ్యమ్మ దాసుడు తులసీరావు కుటుంబీలకు రాములుకు చేతబడి ఉందని ఉసిగొల్పడంతో ఈ హత్య జరిగిందని విచారణలో తేలిందన్నారు. ఎనిమిది మందిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. తొమ్మిదో నిందుతుడు పొందూరు గణపతి అలియాస్ రెయ్యమ్మ దాసుడును విచారణ అనంతరం అరెస్టు చేయాల్సి ఉందన్నారు. సమావేశంలో కాశీబుగ్గ ఎస్‌ఐ నర్సింహమూర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

కుల ధ్రువపత్రాల పత్రాల జారీలో జాగ్రత్త

శ్రీకాకుళం సిటీ : కుల ధ్రువపత్రాలు జారీ చేసినప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ తహశీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సమస్యలపై శ్రీకాకుళం రెవెన్యూ డివిజన్‌కు సంబంధించిన రెవెన్యూ అధికారులతో జెడ్‌పి సమావేశ మందిరంలో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కుల ధ్రువపత్రాలను జారీ చేయాలని సూచించారు. లేదంటే భవిష్యత్‌లో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. విఆఆర్‌ఒ స్థాయి సమస్యలు సక్రమంగా రిపోర్టు అందజేయాలని ఆదేశించారు. మండలాల వారీగా ఉన్న భూ సమస్యలు, కోర్టు కేసులు, గ్రీవెన్స్, సర్వే, సర్టిఫికేట్లు జారీ తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఆర్‌డిఒ కె.సాయి ప్రత్యూష, డిప్యూటీ కలెక్టర్ జి.జయదేవి, కలెక్టరేట్ పరిపాలనాధికారి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా జన యావన్మందికి తెలియజేయునది ఏమనగా, శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం మున్సిపాలిటీ చిన్న బరాటం వీధి చంద్రమౌళి హౌసెస్ లో నివాసం ఉంటున్న **పట్నాల లేట్ కృష్ణమూర్తి** గారి కుమారుడు పట్నాల వేణుగోపాలరావు దగ్గర నుండి శ్రీకాకుళం మున్సిపాలిటీలో గుజరాత్ పేట హయాత్ నగరం మెయిన్ రోడ్ లో నివాసం ఉంటున్న అందవరపు సూర్యనారాయణ గారి కుమారులు అందవరపు సతీష్ బాబు అతని భార్య అందవరపు ద్రాక్షాయని 2021వ సంవత్సరం ఫిబ్రవరి 6వ తేదీన శ్రీకాకుళం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రీ జరిగింది. అప్పటి నుండి వీరి హక్కు అనుభవంలో ఉన్నది. మీరు ఇటీవలి కాలంలో వారి అవసరాలు నిమిత్తము అమ్మకంనకు పెట్టిరి. పర్లాకిమిడికి చెందిన కోరాడ రోహిత్ కుమార్ గారు కొనుగోలు చేయడానికి అంగీకారం కుదిరింది అయితే సదరు ఈ క్రింది షెడ్యూలు ఆస్తి కి ఎవరికైనా ఎటువంటి తగాదాలు గానీ ఇంకెవర్రైనను వారసులుగానీ ఉన్న యెడల వారం రోజుల్లో ఈ క్రింది అడ్రస్ కు తెలుపగలరు అట్లు లేని యెడల ఎటువంటి ఆటంకాలు లేవని భావించి నేను రిజిస్ట్రేషన్ చేసుకొంటాను.

షెడ్యూల్: శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం సబ్ డివిజన్ శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ శ్రీకాకుళం మున్సిపాలిటీలో చేరిన గుజరాత్ పేట ఉరఫ్ హయతినగరం గ్రామ లెక్క దాఖల కలిగిన సర్వేన నెం.156/4 సర్వే నెం. 156/9 భాగమైనట్టే శారద హైటెక్ సిటీగా ఎల్పి నెంబరు 33/2013 రు గా VUDA వారి వలన ఎప్రోవల్ కాబడిన లేఅవుట్ ప్లాట్ లో చేరిన **ఫ్లాట్ నెంబర్ 21** రు గల కాళీ స్థలమునకు హద్దులు. తూర్పు పడమరలకు 36అడుగులు ఉత్తర దక్షిణ లకు 65 అడుగులు కొలతలు అనగా 260 చ//గ లేక 217.464 చ// మీటర్లు గల విస్తీర్ణం నాకు హద్దులు

తూర్పు : ఫ్లాట్ నెంబర్ 22 గల ఖాళీ స్థలం .
దక్షిణ : ఫ్లాట్ నెంబర్ 23 ఖాళీ స్థలం.
పడమర : రస్తా
ఉత్తర : 40 అడుగులు వెడల్పు గల లేఅవుట్ రోడ్డు.

ఇట్లు
కోరాడ రోహిత్ కుమార్
పర్లాకిమిడి, సెల్: 7799232327

మాట్లాడుతున్న విప్ అశోక్

అవినీతి లేని పాలనే ధ్యేయం

విప్ బెందాళం అశోక్

ప్రజాశక్తి - కంచిలి

అవినీతి లేని పరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. మండలంలోని జె.శాసనంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను గురువారం ప్రారంభించారు. అనంతరం రేషన్ లబ్ధిదారులకు ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో, ఒక యాడాదిలోనే ఐదింటిని అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. శాసనం పంచాయతీ పరిధిలో లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటుంటే వైసిపి నాయకులు అడ్డు పడ్డారన్నారు. వైసిపి నాయకులు గ్రామాల్లో చేస్తున్న రాజకీయాలు చూస్తుంటే జుగుప్సాకరంగా ఉన్నాయన్నారు. మండలంలోని అర్జునపురంలో శ్మశానాల విషయంలో కూడా వైసిపి, టిడిపి అంటూ చేస్తున్న ప్రచారం విగ్రహాల రాజకీయాలకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జ్ దాసరి రాజు, మాదిన రామారావు బంగారు కురయ్య, పైల పురుషోత్తంరెడ్డి, మద్దిల నాగేష్, పైల రామారావు, మద్దిల ఆనంద్, డొక్కరి ఈశ్వరరావు, తహశీల్దార్ రమేష్ కుమార్, ఎంపిడిఒ తిరుమలరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిర్ల ప్రసాద్

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

కొత్తూరు: స్త్రీశక్తి పథకంలో ఆటో డ్రైవర్లకు నష్టం వాటిల్లుతుందని, ప్రభుత్వం ఆదుకోవాలని ఆటోడ్రైవర్ల యూనియన్ గౌరవాధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేసిన ప్రభుత్వం ఆటో డ్రైవర్ల వాహనమిత్ర పథం ద్వారా రూ.25 వేలు ఇవ్వా ఆదుకోవాలన్నారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు ఆటోడ్రైవర్లను ఆదుకోకపోవటం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. స్వయం ఉపాధి పొందుతున్న ఆటోడ్రైవర్లను ఆదుకోవాలన్నారు. ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు బి.సురేష్, తవుడు, రామారావు, జమ్మయ్య, సంతు, నరేష్, శంకర్, ప్రసాద్, ఇల్లయ్యపాల్గొన్నారు.

పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

శ్రీకాకుళం సిటీ: నగరంలోని చిన్నబజార్ రోడ్‌లోని దూదివారి కోవెల వెంకటేశ్వరస్వామి, కొన్నావీధి భీమేశ్వరాలయం, తుమ్మ వీధి లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో నూతనంగా ఏర్పడిన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ అధికారి పాలక మండలి సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

అడిగేదెవరు ..?

నిర్మిస్తాం.. కూల్చుతాం.. వాడుతాం

ప్రజాశక్తి - సంతబొమ్మాళి

సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు రహదారుల నిర్మాణంపై మండల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. అవసరానికి తగ్గట్టు రహదారులు, వంతెనలు కడతారు... వాడేసి కూల్చేస్తారు.. మళ్లీ అవసరమైతే పాత రోడ్డు, పాత వంతెనే వాడుతున్నారు. కనీసం ప్రజలకు ఇబ్బందులు కలిగినా పట్టించుకోవడం లేదని తీర ప్రాంత గ్రామస్తులు విమర్శలు గుప్పిస్తున్నారు.

నిర్మించారు... కూల్చివేశారు

నౌపడ-మూలపేట రహదారిలో రాజపురం వద్ద రెండు పాత వంతెనలు ఉండటంతో పోర్టు వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. దీంతో యాజమాన్యం సమాంతరంగా మరో రెండు కొత్త వంతెనలు నిర్మించింది. ఏడాదిగా ఆ వంతెనలపైనే వాహనాలు నడిచాయి. అయితే, రెండు నెలల క్రితం నౌపడ నుంచి ఉప్పుగెడ్డలు మీదుగా పోర్టుకు కొత్త రహదారి వేసిన తర్వాత, పాత రహదారి పూర్తిగా వదిలేశారు. అంతేకాకుండా కొత్తగా నిర్మించిన ఆ రెండు వంతెనలను కూడా పోర్టు యాజమాన్యం కూల్చివేయడంతో స్థానికులను తీవ్రంగా ఆగ్రహానికి గురిచేసింది.

పాత రహదారి మళ్లీ వినియోగం

ఇటీవల కురిసిన వర్షాలతో కొత్త రహదారి నీటమునిగిపోవడంతో యాజమాన్యం మళ్లీ పాత రహదారినే వాడుతోంది. ఇప్పటికే శిథిలావస్థలో ఉన్న వంతెనలు మరింత దెబ్బతినడంతో ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. దీంతో సున్నాపల్లి, కొత్తలింగూడు, సంధిపేట, మేఘవరం గ్రామాల ప్రజలు పోర్టు యాజమాన్యం నిర్లక్ష్యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

వరదనీటి ప్రవాహంపై సరైన అంచనాలు లేకపోవడం, సరైనచోట్ల కల్వర్టులు లేకపోవడం వల్లే ఈ ప్రాంతం తరచూ ముంపునకు గురవుతోందని వారు ఆరోపిస్తున్నారు. పోర్టు నిర్మాణానికి తొలగించిన వంతెనలను మళ్లీ పునర్నిర్మించాలని, వరద నీరు వెళ్లేందుకు కల్వర్టులు ఏర్పాటు చేయాలని, స్థానిక పరిస్థితులపై అవగాహన ఉన్న అధికారులతో సర్వే చేయించి అవసరమైన చోట్ల కల్వర్టులు, వంతెనలు, అండర్పాస్ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పోర్టు యాజమాన్యం తీరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మేఘవరం ఎంపిటిసి సూరాడ రాజారావు, స్థానిక గ్రామాల రైతులు, గ్రామస్తులతో కలిసి గురువారం వంతెనలను పరిశీలించారు. యాజమాన్యం తీరుపైన వంతెన పైనే నిరసన వ్యక్తం చేశారు.

రాజపురం వద్ద నిర్మించి తొలగించిన బ్రిడ్జి

పాత బ్రిడ్జిని పరిశీలిస్తున్న గ్రామస్తులు

నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

మోహనరావు

పలాస మండలం కేశుపురంలో మూఢత్వం పేరుతో వృద్ధుడిని దారుణంగా హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని యువజన సంఘం నాయకులు ఎం.మోహనరావు, బి.క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వజ్రపుకొత్తూరులో గురువారం విలేకరులతో మాట్లాడారు. కేసుపురానికి చెందిన ఉంగ రాములు చేతబడి పెడుతున్నాడడన్న నెపంతో అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు రాళ్లతో, కట్టెలతో కొట్టి చంపే దుర్ఘటన అత్యంత దారుణమైన, నీచమైన ఘటన అని వారు అన్నారు. సైన్స్ ఒకపక్క పెరుగుతుంటే... మరో పక్కకొద్ది మంది మూఢత్వంతో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నైతిక బాధ్యత వహించాలనానరు. అనారోగ్యం పాలైన వ్యక్తికి జబ్బు ఏంటో తెలుసుకోకుండా అజ్ఞానంతో ఉన్మాదంతో ప్రవర్తించడం సరైన పద్ధతి కాదన్నారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అన్ని కోణాల నుంచి చర్యలు చేపట్టాలని కోరారు.

మాజీ ఎంపిటిసి మృతి

నందిగాం : మండలంలోని పెద్ద తామరపల్లి ఎంపిటిసి మాజీ సభ్యులు బొడ్డంకి బాలరాజు (60) గురువారం మృతి చెందారు. ఎంపిటిసిగా 2001 నుంచి 2006 వరకు పనిచే శారు. ఈయన కొంతకాలంగా అనారోగ్యానికి గురై మృతి చెందారు. ఈయనకు భార్య రాజ్యలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త పేరాడ తిలక్, ఎంపిపి ఎన్.శ్రీరామ్మూర్తి, మాజీ ఎంపిపి బాలకృష్ణారావు, నందిగాం సర్పంచ్ ప్రతినిధి జె.జయరాం పరామర్శించారు.

పిఎంజె బాబుకు నామినేటెడ్ పదవి

పిఎంజె బాబు

శ్రీకాకుళం సిటీ: విశ్రాంత ఆర్‌డిఒ, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పిఎంజె బాబుకు రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవిపై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ తన సేవలు గుర్తించిందని, సమర్థవంతంగా విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వాటర్ ట్యాంక్‌కు స్థల దానం

రణస్థలం: మండలంలోని కోటపాలెం పంచాయతీ వై.లంకపేటకు జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా వాటర్ ట్యాంకు మంజూరైంది. వాటర్ ట్యాంకు నిర్మాణానికి జనసేన నాయకులు గొర్లె సూర్య, ఆయన కుటుంబ సభ్యులు గొర్లె రామప్పడు, గొర్లె గౌరి, గొర్లె సురిబాబు, గొర్లె సతీష్‌లు ముందుకు వచ్చి 2.50 సెంట్లు స్థలాన్ని విరాళంగా అందించారు. గ్రామస్తులు ఆ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎఎంసి చైర్మన్ల నియామకం

ప్రజాశక్తి - టెక్కలి

శేషగిరిరావు

పద్మ

నియోజకవర్గ పరిధి కోటబొమ్మాళి ఎఎంసి చైర్మన్‌గా టెక్కలి మండల టిడిపి అధ్యక్షులు బగాది బగాది శేషగిరిరావు, ప్రభుత్వం గురువారం నియమించింది. రాజకీయ జీవితం ఆరంభం నుంచి టిడిపిలో కీలక పాత్ర పోషించిన శేషగిరిరావుకు ఈ అవకాశం లభించడంపై పలువురు అభినందించారు. తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడులకు అభినందనలు తెలియజేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో కోల లవకుమార్, దల్లి ప్రసాదరెడ్డి, రొయ్య ప్రవీణ్, మామిడి రాము, బగాది సునీల్‌కుమార్, పి.వినోద్‌కుమార్ ఉన్నారు.

లావేరు : ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా లావేరుకు చెందిన నిడిగంటి పద్మను నామినేట్ చేస్తూ... ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పద్మ భర్త త్రినాథ్ లావేరు జెడ్‌పిటిసిగా పనిచేశారు. పద్మ నియామకంపట్ల సిఎం చంద్రబాబు, ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, ఎంపీ కె.అప్పలనాయుడు, టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కె.అప్పలనాయుడు, ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావులను మర్యాదపూర్వకంగా కలిశారు.

ముగిసిన శిక్షణ

పలాస : స్థానిక సూర్యతేజ డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా మేజిక్ బస్ సంస్థ ఆధ్వర్యాన లైఫ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, వివిధ అంశాలపై గురువారం నిర్వహించిన శిక్షణ ముగిసింది. సంస్థ డైరెక్టర్ దువల వెంకటేష్ విద్యార్థులకు కమ్యూనికేషన్ సిల్క్స్, ఇంటర్వ్యూ ఎటిక్విట్స్, ఎడ్యుకేషనల్ అండ్ కెరీర్ కౌన్సిలింగ్, సాఫ్ట్ మేనేజ్‌మెంట్ స్కిల్స్, డిజిటల్ మీడియా ప్లాట్‌ఫాంలో సేవ్ ఇంట్రడక్షన్, నాయకత్వ లక్షణాలు వంటి పలు అంశాలపై శిక్షణ అందించారు. అలాగే వివిధ రూపాల్లో శిక్షణ అందించారు.

సాదాసీదాగా మండల సమావేశం

ప్రజాశక్తి - నందిగాం

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి నడుపురు శ్రీరామ్మూర్తి అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. ముందుగా వ్యవసాయ శాఖపై జరిగిన చర్చిలో సభ్యులు మాట్లాడారు. ఎరువులు కొరత తీవ్రంగా ఉందని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. వెలుగు, విద్యాశాఖ, ఉపాధి హామీ, పశుసంవర్ధకశాఖ, ఆర్‌అండ్‌బిశాఖలపై చర్చించారు. రెవెన్యూకు సంబంధించి డిటి ఆర్.రామారావు మాట్లాడుతూ సుమోటోగా శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందిస్తామని, వీటిలో తప్పులను సరిచేసుకోవాలని సూచించారు. ఒక ఎల్‌పి నంబరులో ఉన్న భూమి, అందులో కొంతమంది భూమి విక్రయించాలనుకుంటే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో చెల్లుబాటు అవ్వడం లేదని సభ్యులు పి.ఆశారాణి, పి.మోహనరావు, టి.రాజు, కె.తరిమినమ్మలు టిడి దృష్టికి తీసుకొచ్చారు. డిటి మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సమయంలో ఆటంకాలు వస్తే నేరుగా రిజిస్టర్ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయానికి సమాచారం అందజేయాలన్నారు. దానిని సరిచేస్తామని చెప్పారు. ఎఒ బి.శ్రీకాంత్‌వర్మ మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలోని 21 గ్రామ సచివాలయం నుంచి ఎరువులు అందించామని, మరి ఒకటి రెండు రోజుల్లో పది మెట్రిక్ టన్నుల యూరియా మండలానికి రానుందని చెప్పారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారి కూరేసి బెహరా మాట్లాడుతూ ఇంటింటా కుళాయి పథకం ద్వారా తాగునీరు అమలుల్లో ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కుమార్ పట్నాయక్, డిటి రామారావు, మండల ఇంజినీరింగ్ అధికారి సంతోష్‌కుమార్, ప్రత్యేక ఆహ్వానితులు చిని జోగారావు పాల్గొన్నారు.

అధికారులతో చర్చిస్తున్న సభ్యులు

అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

పలుచోట్ల అన్నదానం

రణస్థలం రూరల్ : స్థానిక తహశీల్దార్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన అన్నదానంలో ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు పాల్గొని స్వయంగా అన్నదానం చేశారు. లంక శ్యామలరావు, డిజిఎం ఆనందరావు, పిన్నింటి భానోజీ నాయుడు, పిషిని జగన్నాథం నాయుడు, దారపురెడ్డి రాంబాబు, దన్నాన మహేష్, బాలి శ్రీనివాసరావు, రామ్మోహనరావు, సంతోష్ పాల్గొన్నారు.

రణస్థలం: స్టానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ ప్రాంగణంలో వినాయక ఉత్సవాలు ముగింపు వేడుకలను పురస్కరించుకుని గురువారం అన్నదానం నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి ఏడు వేల మంది యాత్రికులు పాల్గొన్నారు.

పోలాకి: పోలాకి పంచాయతీ విశ్వేశ్వర నగరంలో అన్నదానం నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి 2,500 మంది వరకు యాత్రికులు పాల్గొన్నారు. అలాగే కమిటీ సభ్యులు లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో బరాటం మణికంఠ దంపతులు రూ.8 వేలుకు పాట పాడి లడ్డూను కైవసం చేసుకున్నారు.

లావేరు : మండలంలోని లావేరు గ్రామ పంచాయతీ కేశవరాయపురంలో వినాయక నవరాత్రులు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. లావేటిపాళెం, జి.జి.వలస, లావేరు, సీతంవలస, వస్త్రాపూరి కాలనీ, అప్పాపురం, రాము నిపాళెం, కిల్లనపేట, వడ్డిపేట యాత్రికులు పాల్గొన్నారు.

పలు ఆకారాల్లో దీపాలంకరణ

వినాయకుడి ఆకారంలో దీపాలంకరణ

పొందూరు: పొందూరు మండల కేంద్రంలోని కనకల వీధిలో ఏర్పాటు చేసిన వినాయకచవితి మహోత్సవాల్లో భాగంగా దీపాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడు, లింగాకారంతో పాటు వివిధ రకాల ఆకారాలలో దీపాలంకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, యువకులు, కమిటీ సభ్యులు పాల్గొని దీపాలను వెలిగించారు.

ఎరువులు నిల్వ ఉంచిన వ్యక్తి అరెస్టు

రణస్థలం: మండలంలోని నారువలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖతో కలిసి బుధవారం దాడులు చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన 25 ఎరువుల సంచులు (1180 కిలోలు) విలువ రూ.45,011 స్వాధీనం చేసుకున్నారు. గోదాం మమిడి పాకవెంకట సత్యనారాయణ చెందినదిగా తేలడంతో ఈ ఘటనపై జె.ఆర్.పురం ఎస్ఐ ఎస్.చిరంజీవి కేసు నమోదు చేశారు. గురువారం పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరుపర్చారు. నిందితుడు ఎరువులను లైసెన్స్ లేకుండా నిల్వ ఉంచి, రైతులకు అధిక ధరలకు విక్రయించినట్లు అంగీకరించినట్లు ఎస్ఐ తెలిపారు.

సంక్షిప్త వార్తలు

అందుబాటులో ఎరువులు

ఆమదాలవలస: మండలంలో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని ఎఒ మెట్ట మోహనరావు తెలిపారు. పట్టణంలోని వ్యవసాయాధికారి కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. మండలంలో మొత్తం 13వేల ఎకరాల భూమిలో సాగు అవుతుందని, అందుకోసం 975 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని వివరించారు. ఇప్పటివరకు రైతు సేవా కేంద్రాల ద్వారా 582 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల ద్వారా 387 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామని తెలిపారు.

చారిత్రాత్మక నిర్ణయం

విఠల్‌రావు

పలాస : యూనివర్సల్ హెల్త్ పాలసీలో భాగంగా ఆరోగ్యానికి భద్రత కల్పించేందుకు క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని, ఇది చారిత్రాత్మక నిర్ణయమని టిడిపి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్‌రావు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలో ఇదో సువర్ణఘట్టంగా చెప్పారు. ప్రతి కుటుంబానికీ రాష్ట్రంలో ఎంపిక చేసిన 2,500 ఆస్పత్రుల్లో రూ.25 లక్షల వరకు ఆరోగ్యబీమా వర్తింపజేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో అద్భుతాలు సృష్టిస్తోందని కితాబునిచ్చారు.

యూరియా వాడకం తగ్గించాలి

కోటబొమ్మాళి: ఖరీఫ్ సీజన్‌లో వరి సాగుచేస్తున్న రైతులు యూరియా వాడకం తగ్గించాలని టెక్కలి ఎడిఎ జగన్మోహనరావు తెలిపారు. మండలంలోని జీయన్నపేట రైతు సేవా కేంద్రంలో రైతులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ-పంట నమోదును తమ యొక్క రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఎఒ ఎస్.గోవిందరావు ఆధ్వర్యాన పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

ఎపి నాటక అకాడమీ డైరెక్టర్‌గా కామేశ్వరరావు

కామేశ్వరరావు

ఇచ్ఛాపురం : మండలంలోని కేసురానికి చెందిన టిడిపి నాయకులు దక్కత కామేశ్వరరావుకి ఎపి నాటక అకాడమీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. కామేశ్వరరావు ప్రస్తుతం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి, కేసుపురం నీటి సంఘం అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈయన నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు, విప్ బెందాళం అశోక్, టిడిపి జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణలకు ధన్యవాదాలు తెలిపారు.

వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ

మెళియాపుట్టి: శ్రీకాకుళ పోరాట యోధుడు కుమారన్న, సీతారాముల ఆశయాలను ముందుకు తీసుకెళ్దామని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి కె.సోమేశ్వరరావు, ఆదివాసీ సంఘం నాయకులు సబర బంగ్లా కుమార్ పిలుపునిచ్చారు. ఈ నెల 10న పలాస మండలం పెద్దగంతర వద్ద నిర్వహించనున్న 27వ వర్ధంతి సభ పోస్టర్‌ను మెళియాపుట్టిలో గురువారం ఆవిష్కరించారు. పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ, దళిత, పీడిత వర్గాల పక్షాన నిలబడి పోరాడిన విప్లవకారులను దోపిడీ పాలకవర్గాలు దుర్మార్గంగా కాల్చి చంపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సవర భాష్కరరావు, శ్రీను, లీలారాణి పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలపై సమీక్ష

ప్రజాశక్తి - మెళియాపుట్టి

బంగారు కుటుంబాల గుర్తింపు, వారి అభివృద్ధికి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలపై కార్యదర్శులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జెడ్‌పి సిఇఒ శ్రీధర్‌రాజా అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బంగారు కుటుంబాలపై గురువారం కార్యదర్శులతో సమీక్షించారు. ఈ కార్యక్రమాల అమలులో పారదర్శకత, సమర్థతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా, ఇఒపిఆర్‌డి తారకేశ్వరి పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి వినతి

మెళియాపుట్టి: మెళియాపుట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మించాలని ప్రిన్సిపాల్ చంద్రమౌళి కోరారు. ఈ మేరకు ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండాను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సంసదర్భంగా మాట్లాడుతూ భవనం చుట్టూ రక్షణ లేకపోవడంతో విద్యార్థులు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే ఆస్తులను రక్షించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా వెంటనే ప్రహరీ నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనిపై ఎంపిడిఒ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో లెక్చరర్ వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ఆమదాలవలస : సన్మానిస్తున్న విద్యార్థులు

కవిటి: ప్రభుత్వ జూనియర్ కళాశాల, కళ్యాణి ఆంగ్ల పాఠశాలలో గురువారం ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రిన్సిపాళ్ల కె.సింహాచలం నాయుడు, బిందుమాధవి, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు, అధ్యాపకులను సత్కరించారు. కళ్యాణి పాఠశాల ఎఒ రాణి, అధ్యాపకులు జె.పాపారావు, జి.విష్ణుమూర్తి, పి.హరి, ఉగాది నాయుడు, డి.అనసూయ, బి.శ్రీనుబాబు, కె.కరుణశ్రీ, పి.రమేష్ పాల్గొన్నారు.

ఆమదాలవలస : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారతదేశ ప్రథమ ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు పి.రవికుమార్ అధ్యకతన నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు జి.అప్పారావు, పి.రవికుమార్, పి.రామస్వామి నాయుడు, బి.శరత్ కుమారి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి పదవిని అలంకరించిన రాధాకృష్ణన్ మహనీయులని అని అన్నారు. ఉపాధ్యాయులు జి.కుమారి, ఎం.ఉమాకుమారి, ఎస్.సులోచనరాణి, షేక్షావలి, బి.ఎ.శివరాజ్, టి.సి.మనోహర్, కోట ఈశ్వరరావు, ఎం.వి.ఆర్. బట్లు పాల్గొన్నారు. పట్టణంలోని భవిత పాఠశాలలో కరస్పాండెంట్ సువ్వారి మురళీధరరావు, డైరెక్టర్ ఎస్.సునీతలకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం కిల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : మండలంలోని కంబాలరాయుడుపేట మండల పరిషత్ మోడల్ ప్రైమరీ స్కూల్‌లో ముందుస్తు ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లకినాన కరుణాకర్, ఉపాధ్యాయులు కృష్ణారావు, తులసీరావు, వెంకటరమణ, అనిల్ పాల్గొన్నారు.

పలాస : మండలంలోని బ్రాహ్మణతర్ల ఉన్నత పాఠశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తారకేశ్వర పండా పాల్గొన్నారు. పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, పీడీ తవిటయ్య పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మండలంలోని ధర్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థి మధుసూదన్‌రెడ్డి దుశ్శాలువ కప్పి సన్మానించి మోమెంటో అందజేశారు. గ్రామ పెద్దలు తులసీరెడ్డి, హేమరాజు, పిట్టా వాసుదేవులు, మహంతి పాల్గొన్నారు.

నరసన్నపేట : మండలంలోని రావులవలస ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం శ్రీరామ్మూర్తి, ఉపాధ్యాయులు టి.పద్మజ, ఎం.లక్ష్మీనారాయణ, కె.పావని, ఎం.రాంబాబులను సన్మానించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

శ్రీనివాస్ మృతదేహం

కోటబొమ్మాళి : మండలంలోని జాతీయ రహదారి చిన్నబమ్మిడి కూడలి వద్ద గురువారం సంభవించిన రోడ్డు ప్రమాధంలో గార మండలం శ్రీకూర్మం గ్రామానికి చెందిన జగలింగు శ్రీనివాస్ (39) మృతి చెందాడు. మృతుడు చిన్నబమ్మిడి వద్ద జాతీయ రహదారిలో నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ సమయంలో వెనుక నుంచి గుర్తు తెలియన లారీ ఢీకొనడంతో అక్కడకక్కడే మృతి చెందాడు. స్థానికులు సమాచారం మేరకు ప్రమాదానికి కారణమైన లారీని గుర్తించామని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని ఎస్ఐ వి.సత్యనారాయణ తెలిపారు.

గాయపడిన మహిళ మృతి

ఆమదాలవలస : మండలంలోని కొత్తవలసలో బుధవారం జరిగిన కొట్లాటలో గాయపడిన అరసవిల్లి హరమ్మ (60) గురువారం మృతి చెందిందని ఎస్ఐ బాలరాజు తెలిపారు. రజక, కళింగుల మధ్య జరిగిన కొట్లాటలో హరమ్మ తీవ్రంగా గాయపడడంతో ఆస్పత్రికి తరలించారని అన్నారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించిందన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

శ్రీకాకుళం సిటీ: పట్టణంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ సమీపంలో గురువారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో గుణపూరు శంకరరావు గాయపడ్డారు. రాజాం మండలం గెడ్డకంచరాంకు చెందిన ఆయన ఆస్పత్రికి వచ్చారు. తిగిగి స్వగ్రామం వెళ్లే క్రమంలో కాంప్లెక్స్‌లో బస్సు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వెంటనే 108లో రిమ్స్‌కు తరలించారు. అవుట్ పోస్టు పోలీసులు సంబంధిత పోలీస్‌స్టేషన్ వివరాలు అందజేశారు.

క్రైమ్ కార్నర్

విద్యుదాఘాతంతో వ్యక్తికి...

మెళియాపుట్టి: మండలంలోని జీడిపాలెంకు చెందిన సవర భాస్కరరావు గురువారం విద్యుత్ ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. తన స్వగృహంలో విద్యుత్ లేకపోవడంతో విద్యుత్ స్తంభం ఎక్కి సరిచేస్తున్నాడు. ఈ సమయంలో విద్యుత్ షాక్ గురయ్యారు. వెంటనే అతడిని స్థానికులు చికిత్స నిమిత్తం శ్రీకాకుళం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

పరామర్శిస్తున్న తిలక్

వైసిపి నాయకునిపై నౌపడ ఎస్ఐ దాడి!

సంతబొమ్మాళి: నౌపడ ఎస్ఐ జి.నారాయణస్వామి తనపై అకారణంగా దాడి చేశారని మూలపేట గ్రామ సర్పంచ్ సోదరుడు జీరు విశ్వనాథం ఆరోపించారు. టెక్కలిలోని జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. తాము నలుగురితో కలిసి రొయ్యల చెరువులు సాగు చేస్తున్నామని అన్నారు. రొయ్యలకు మేత వేస్తున్న సమయంలో ఎస్ఐ, కానిస్టేబుల్ వచ్చి తమ బావ బావమరిది మంగి రామారావును స్టేషన్‌కు రమ్మని పిలిచారని చెప్పారు. వెంటనే వెళ్లలేమని, తరువాత ఇద్దరం కలిసి వస్తామని చెప్పినట్లు తెలిపారు. దీంతో ఆగ్రహించిన ఎస్ఐ తనపై పిడిగుద్దులతో దాడి చేసి పెదవి, ఛాతిపై గాయాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చెరువుల చుట్టూ వరద ముంపు నీరు చేరిందని, రొయ్యల చెరువులు వద్ద కాపలా ఉండాల్సిన సమయంలో ఆస్పత్రిలో ఉన్నానని చెప్పారు. తమ చెరువులకు ఏమైనా హాని జరిగితే దానికి ఎస్ఐ కారణమని ఆరోపించారు. ఈ విషయంలో ఎస్ఐని ఫోన్‌లో సంప్రదించగా స్పందించలేదు.

తిలక్ పరామర్శ

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విశ్వనాథంను వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ పరామర్శించారు. పోలీసులు టిడిపి నాయకుల ఒత్తిడికిలోనై వైసిపి కార్యకర్తలపై దాడులు చేయడం అన్యాయమని విమర్శించారు. ఈ ఘటనపై న్యాయపోరాటం చేస్తామని తెలిపారు.

డిఎస్‌పికి ఫిర్యాదు

టెక్కలి రూరల్ : విశ్వనాథంపై దాడి చేసిన నౌడప ఎస్ఐ చర్యలు తీసుకోవాలని పేరాడ తిలక్ డిఎస్‌పి లక్ష్మణరావుకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కెల్లి జగన్నాయకులు, బుడ్డ మోహన్‌రెడ్డి, మేరుగా అప్పారావు, మార్పు అశోక్‌చక్రవర్తి, నక్క భీమారావు, జీరు బాబూరావు, టి.నారాయణ, సత్తారు సత్యం, పీత రమణబాబు, కిల్లి అజయ్, జీవన్‌రావు పాల్గొన్నారు.

చోరీ బైకుల స్వాధీనం

పొందూరు: సాంకేతిక సహాయాన్ని ఉపయోగించి చోరీకి గురైన నాలుగు ద్విచక్రవాహనాలను, ఒక లగేజీ ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు శ్రీకాకుళం డిఎస్‌పి సిహెచ్.వివేకానంద తెలిపారు. పొందూరు పోలీస్‌స్టేషన్ గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో కార్డాన్‌సెర్చ్ నిర్వాహణ సమయంలో గతంలో చోరీకి గురైన బైక్‌కు సంబంధించి యజమాని ఫోన్‌లోకి వచ్చిన సమాచారం ఆధారం చేసుకుని సాంకేతిక సహాయం ద్వారా బైకులను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. శ్రీకాకుళంలోని మంగువారి వీధికి చెందిన బొమ్మలాట మోహనరావు, బొమ్మలాట ఢిల్లీలు ద్విచక్ర వాహనాలను చోరీ చేసి విక్రయిస్తుంటారు. వీరిలో బైకుల దొంగతనం కేసులో ప్రస్తుతం జైలుశిక్ష అనుభవిస్తున్న మోహనరావు మూడు, ఢిల్లీ బైక్ చోరీ చేశారు. శ్రీకాకుళానికి చెందిన తోట శ్రీనివాసరావు, మెండ శివలు కొత్తూరులో చోరీ చేసిన లగేజీ ఆటోను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ విధంగా చోరీకి గురైన వాహనాలను ఢిల్లీకొనుగోలు చేస్తూ విక్రయిస్తుంటాడని పేర్కొన్నారు. జైలులో ఉన్న మోహనరావును పూర్తిస్థాయిలో విచారిస్తే మరికొన్ని ద్విచక్రవాహనాలను స్వాధీం చేసుకోవడానికి అవకాశం ఉందని పేర్నొన్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలు మొత్తం విలువ సుమారు రూ.4 లక్షలు ఉంటుందని అంచనా వేశామన్నారు. ద్విచక్రవాహనాల యజమానులను గుర్తించి అందజేస్తామని తెలిపారు. ఈయనతో పాటు సిఐ పి.సత్యనారాయణ, ఎస్ఐ వి.సత్యనారాయణ, ట్రైనీ ఎస్ఐ మోహిని, పోలీస్ సిబ్బంది ఉన్నారు. పోలీస్ సిబ్బంది ఎస్‌పి కె.వి.మహేశ్వరరెడ్డి అభినందించారు.

బైక్‌లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ప్రజాశక్తి

తెలుగు దినపత్రిక

ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేక అనుబంధం

శ్రీకాకుళం

శుక్రవారం 5-9-2025 12 పేజీలు

గురువు స్థానం పదిలమేనా?

TEACHER'S DAY

నేడు ఉపాధ్యాయ దినోత్సవం

ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ఉన్నాం. ఒకప్పుడు నల్లబోర్డుపై బోధన చేసే చోటనే ఇప్పుడు డిజిటల్ తెరపై పిల్లలకు సులువుగా అర్థమయ్యేలా గురువులు పాఠాలు చెబుతున్నారు. బాలలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు మాత్రమే కాకుండా సమాజంలో మాస్టార్లు ప్రధాన భూమిక పోషించేవారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యావిధానాల్లో, సమాజంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ పరిస్థితుల్లో ఉపాధ్యాయుల పాత్ర ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇప్పుడు సమాజంలో ఉపాధ్యాయుడి స్థానం ఏమిటి? అతడికి ఏ హోదా లభించాలి ? దేశాల మధ్య ఎంత భిన్నత్వం వున్నప్పటికీ గురువుల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రభుత్వాల వద్ద ఏ ఉమ్మడి ప్రణాళికలు ఉండాలి? ఏ ప్రమాణాలు పాటించాలి? ఎలాంటి విధానాలు ఉండాలి ? వీటన్నింటిపై సెప్టెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

...2వ పేజీలో

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జ్ఞానమనే జ్యోతిని విద్యార్థులో ప్రజ్వలించి
అజ్ఞాన తిమిరాంధకారాలను
పారద్రోలి.. భావి భారత పౌరులను
తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయులందరకీ
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
డా॥ NSN స్వామి
ప్రిన్సిపాల్,
ప్రభుత్వ డిగ్రీ కాళాశాల,
ఆమదాలవలస.
మరియు సిబ్బంది

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల,
ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు
మరియు ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
డా॥ నగిరి మోహనరావు
MA, MA, MA, MA, B.Ed టీచర్,
ఎం.పి.పి స్కూల్, రామయ్యపట్టణం
సోంపేట మండలం.
ఫౌండర్ చైర్మన్,
జై భీమ్ సేన, శ్రీకాకుళం

ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
సోంపేట మండలంలో ప్రాథమిక పాఠశాల,
ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలల
ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
గార రాజేష్ కుమార్
రాష్ట్ర కౌన్సిలర్, ఎ.పి.టి.ఎఫ్
ఎం.పి.యు.పి. స్కూల్,
బారువ కొత్తూరు, సోంపేట మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ
ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు,
పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు
Happy Teacher's Day
ఎ. గోవిందరావు
M.A., B.L.I.Sc., B.Ed
గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్తూరు.
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది

ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
UTF
ఆంధ్రప్రదేశ్
ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్)
యు.టి.ఎఫ్ శ్రీకాకుళం జిల్లా కమిటీ

ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
శ్రీమతి కె. పద్మావతి
రాష్ట్రీయ ఉపాధ్యాయ
పండిత పరిషత్, రాష్ట్ర కార్యదర్శి.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఓ విద్యార్థిలాగా నిరంతరం నేర్చుకుంటూ..
నిరంతరం విద్యార్థులకు నేర్పించి...
మంచి విద్యావంతులను
తయారు చేసే గొప్ప వ్యక్తి టీచర్
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
B. CHANDRA MOHAN
Principal & Correspondent
St. JUDE'S SCHOOL
LKG to Xth EM
Visakha 'B' Colony, Behind Ramalaxmana Theatre,
SRIKAKULAM, Ph: 08942-220307; Cell : 9491106664

ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల,
ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు
మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
హనుమంతు రవికుమార్
టీచర్,
పి.ఎన్. కాలనీ, శ్రీకాకుళం.

గురువు స్థానం పదిలమేనా..?

కాలం ప్రవాహం లాంటిది. మానవ అవసరాలూ, సంబంధాలూ ఆ ప్రవాహంలో నిరంతరం మారుతుంటాయి. వాటికి తగ్గ విలువలూ ఏర్పడి, సమాజపు అన్నిపొరల్లోకి విస్తరిస్తూ వుంటాయి. విద్యారంగమేమీ దీనికి మినహాయింపు కాదు.

హోదాపై యునెస్కో పత్రం

వీటిపై ఐక్యరాజ్యసమితి విద్యా శాస్త్రీయ సాంస్కృతిక సంస్థ (యునెస్కో) 1966 అక్టోబర్‌లో ఆమోదించిన పత్రం ఆనాటి కంటే ఇప్పుడు మరీ విలువైంది. యునెస్కో చాలా స్పష్టంగా గురువుల హోదా 'విద్యను పిల్లల ప్రాథమిక మానవహక్కుగా ప్రభుత్వాలు గుర్తించడంపై ఆధారపడి వుంది' అని మొదటి వాక్యంలోనే చెప్పింది .మానవాభివృద్ధి ఆధునిక సమాజంలో అన్నిటికంటే విలువైందని ప్రభుత్వాలు గుర్తిస్తే దానికి ప్రధాన సూత్రధారులైన ఉపాధ్యాయులకు న్యాయమైన హోదా సహజంగానే లభించి తీరుతుందని దాని సారాంశం. మరో మాటలో చెప్పాలంటే ప్రభుత్వం విద్యకిచ్చే ప్రాధాన్యతపై గురువుల గౌరవం ఆధారపడి ఉంటుంది.

మరి ఆ విద్య ఎలాంటిదై ఉండాలి?

అది మానవుడి సంపూర్ణ అభివృద్ధికి మార్గదర్శకంగా ఉండాలి. దీన్ని సైతం యునెస్కో ప్రముఖంగా పేర్కొంది. అలాంటి విద్యకు పెద్ద పీట వున్నచోట గురువులు కూడా గొప్ప గురువులే అయి వుంటారు. సామాజిక చైతన్యం, నైతికత, సాంస్కృతిక వికాసం, మానవ హక్కులు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, సమున్నత సమాజ నిర్మాణం మన చదువులకు పరమలక్ష్యంగా వున్నప్పుడు ఉపాధ్యాయులు కూడా దీనికి తగ్గ ప్రమాణాలతోనే వుంటారు. వారి వృత్తి పట్ల ప్రజల్లో అపార గౌరవం వుంటుంది. వారి హోదాకు సమాజమే రక్షణ కవచమవుతుంది.ఇలాంటి ఉపాధ్యాయులకు సంఘాలు పెట్టుకునే హక్కు, తమ హక్కుల్ని కాపాడుకునేందుకు ఉమ్మడి బేరసారాలు చేసే హక్కు కూడా వుండి తీరాలి. వారికి సమానమైన వేతనాలు లభించాలి. ఎలాంటి వివక్షతో వారిని చూడరాదు. ఇవన్నీ 1948- 1960 ల మధ్య అంతర్జాతీయంగా జరిగిన పలు చర్చల్లో ఆమోదించిన అంశాలు. వాటినన్నింటిని యునెస్కో తనపత్రంలో పునరుద్ఘాటించింది. విద్యావ్యాప్తిలో ముఖ్యపాత్ర పోషించే శక్తులుగా ఉపాధ్యాయ సంఘాలను గుర్తించాలని పేర్కొంది. విధాననిర్ణయాలన్నిటిలో వీటిని భాగస్వాముల్ని చేయాలని పేర్కొంది. ఈ సదస్సుకు 75 దేశాలు హాజరయ్యాయి. అందులో మన దేశమూ ఉంది.

మారుతున్న ప్రపంచం

ఇదంతా పాత సంగతి. అరవై ఏళ్ల నాటి సంగతి. ప్రపంచం ఈ తర్వాత శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో పురోగమించింది. దేశాల ఎల్లలు క్రమంగా చెరిగిపోతున్నాయి. ప్రజాస్వామిక విలువలపై ఎప్పుడూ జరగనంత చర్చ జరుగుతున్న కాలమిది. మానవ హక్కులకు ఎక్కడ భంగం కలిగినా భూగోళమంతా నిరసన ధ్వనులు వినిపిస్తున్న రోజులివి. అన్నిటికంటే మించి ఆర్థికాభివృద్ధికి మానవాభివృద్ధిని ఇరుసుగా అటు అర్థశాస్త్రవేత్తలు, ఇటు సామాజిక శాస్త్రవేత్తలు మొత్తం ముక్త కంఠంలో వర్ణిస్తున్న యుగంలో మనమున్నాం. ఆధునిక సమాజం ఇప్పుడు విద్యకిస్తున్న ప్రాధాన్యతను మనమెప్పుడూ ఎరగం. దీనితో పాటు నూతన శాస్త్రాలు, అన్వేషణలు, వాస్తవాలు, నిరూపణలు, తాత్వికతలు కూడా మన విద్యారంగాన్ని విప్లవాత్మకంగా మార్చేస్తున్నాయి. న్యాయంగా అయితే మన చదువులు వీటివల్ల ఒక మహోన్నత విశ్వమానవ సమాజానికి బాటలు వేసేవిగా రూపాంతరం చెంది వుండాలి.

మారిపోయిన విద్యా నిర్వచనం

కానీ నిజంగా విద్యారంగంలో జరుగుతున్నదేమిటి? దీంతో ఉపాధ్యాయుడి హోదా ఏ రూపంలోకి మారుతోంది? అన్నిటికంటే పెద్ద సమస్య ఏమంటే మన విద్యకు నిర్వచనం మారిపోయింది. బతుకుతెరువు కోసం కొన్ని నైపుణ్యాల్ని అందించడం, పోటీ పరీక్షల కోసం కొన్ని మెళకువలను నేర్పించడం, మెదడు నిండా వీలున్నంత సమాచారాన్ని దట్టించడం ప్రస్తుతం చదువుగా దఖలు పడిపోయింది. దీంతో గురువుకి కూడా పిల్లల్ని పరీక్షల్లో గట్టెక్కించడం పరామావధిగా మారిపోయింది. అతని ప్రమాణాలకు ఇదే కొలబద్ద అయిపోయింది.

ఓ ఐదారు దశాబ్దాలకు ముందు "విద్య" అనగానే కొన్ని పదాలు దానికి తప్పనిసరిగా తోడుండేవి. స్వేచ్ఛ, ప్రజాస్వామిక, విమర్శనాత్మక, సృజనాత్మక, విముక్తిదాయక, మానవీయ, సజీవ లాంటి విశేషణాల నుంచి అది విడదీయలేనిదిగా వుండేది. ఎందరు విద్యాతాత్వికులు వీటి చుట్టూ ఎన్ని చర్చోపచర్చలు చేశారో, ఎన్ని ప్రయోగాలు జరిపారో, ఎంతగా జీవితాల్ని అంకితం చేశారో చెప్పలేము. వీరందరినీ మనం గొప్ప గురువులన్నాం. వారి నిర్ధారణలకు, ప్రయోగాలకు మన విద్యా విధానాల్లో, పాఠ్య ప్రణాళికల్లో గొప్ప స్థానం వుండేది. సమాజపు భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని గొప్పగా చెప్పుకునే వాళ్ళం. దీనికి తగినట్టు గురువును సమున్నత స్థానంలో ప్రతిష్టించుకున్నాం.

బీటలు వారుతున్న స్థానం

ప్రపంచీకరణ యుగంలో ఇవన్నీ తల్లకిందులైపోయాయి. సమాజంలో ప్రతిదీ సరుకుగా మారిపోయింది. సరుకు అనగానే మార్కెట్, వ్యాపారం ముందుకొచ్చి మిగతా విలువలన్నీ వెనక్కి పోతున్నాయి. ప్రస్తుతం ఉపాధ్యాయుడి హోదాని అది తీవ్రంగా దెబ్బతీస్తోంది. అతడికిప్పుడు తరగతి గదిలో స్వేచ్ఛ లేదు. పాఠ్యాంశాల రూపకల్పనలో స్థానం లేదు. విద్యావిధానాల్లో ప్రమేయం లేదు. అతని అనుభవాలకు ఏ విలువా లేదు. అన్నిటికంటే ఘోరం అతనికి, విద్యార్థికి మధ్య ఆత్మీయ స్పర్శ లేదు. ఒక సజీవ సంభాషణ లేదు. స్నేహమయ ప్రపంచం లేదు. దీనివల్ల విద్యార్థి ఎంత పోగొట్టుకుంటున్నాడో గురువు కూడా అంతే పోగొట్టుకుంటున్నాడు. పిల్లలెంత నిర్గుణ నిర్వికారులుగా మారుతున్నారో.. ఉపాధ్యాయులూ అలానే అవుతున్నారు. ఒక దశ దాటేప్పటికి మన గురువులు ఏదో పోగొట్టుకున్నామనీ, తమ గురువు స్థానం బీటలు వారిందని గుర్తించే స్పృహను కూడా కోల్పోతున్నారు. మౌనంగా ఒక చట్రంలోకి ఇమిడిపోతున్నారు. ఇంతకన్నా వారికి జరిగే నష్టం ఏముంటుంది?

హరించుకుపోతున్న హక్కులు

కార్మిక చట్టాల్లో మార్పులు, ప్రజాస్వామిక ఉద్యమాల అణచివేత, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల ప్రవేశం లాంటివి ఒకదానికొకటి తోడై ఉపాధ్యాయ సంఘాలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న పెన్షన్ లాంటి హక్కులన్నీ ఒక్కొక్కటీ హరించుకుపోతున్నాయి. సంఘాలకు గుర్తింపు, గౌరవం, విధానాల్లో భాగస్వామ్యం, వాటితో నిరంతర ప్రజాస్వామ్య సంబంధాలు దాదాపు అడుగంటుతున్నాయి. ఎంతో సైద్ధాంతిక నేపథ్యం, చారిత్రక వారసత్వం, సంఘటిత శక్తి, నిర్మాణం గల సంఘాలు కూడా ఎదురీదే పరిస్థితి ఏర్పడుతోంది.

ఒంటరి వాళ్లవుతున్న టీచర్లు

ఇవన్నీ ఒక ఎత్తు.. టీచర్లు సమాజానికి నానాటికీ దూరమైపోడం మరో ఎత్తు. మానవ సంబంధాలన్నీ తారుమారవుతున్న కాలం మనది. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఏ స్నేహ సంబంధాలు లేని విద్యారంగం అంతిమంగా టీచర్లని కూడా ఒంటరి వాళ్లను చేస్తుంది. వారికి సమాజపు మద్దతు కరువయ్యేలా చేస్తుంది. బడి బరువంతా గురువులే మొయ్యాల్సిన స్థితి ఏర్పడుతుంది. దీంతో టీచర్లు ప్రతిదానికీ దోషులుగా నిలబడాల్సి వస్తుంది. వారి హోదా మరీ సన్నగిల్లి పోవడానికిది దారితీస్తుంది. ఇలాంటి పరిణామాల పట్ల ఉపాధ్యాయ వర్గం అప్రమత్తం కావాలి. వీటికి మూలాలు ఎక్కడున్నాయో వెతికి పట్టుకోవాలి. తమనొక్కరినే ఈ ఉపద్రవం చుట్టుముట్టడం లేదనీ, మొత్తం సమాజాన్నీ ఇది ఆవహించిందనీ అర్థం గుర్తెరగాలి.

గురువు ధర్మం గుర్తుంచుకోవాలి

ఉన్నంతలోనైనా తమ స్థానం పదిలంగా వుండాలంటే ఘర్షణ పడక తప్పదు. ఒకవైపు తన స్థాయిని, వృత్తి ప్రమాణాల్ని ఆధునిక సామాజిక అవసరాలకు తగినట్లు పెంచుకుంటూ ఎదురీడం నేర్చుకోవాలి.

పిల్లల మనసుల్ని గెలుచుకొని, సమాజానికి సన్నిహితం కావాలి. సుదీర్ఘ మానవ చరిత్ర ఎన్ని మలుపులు తిరిగిందో గురువులకు మరొకరు చెప్పాల్సిన అవసరం లేదు. ఆ మలుపుల్ని ఏ శక్తులు ఎలా మలుచుకున్నాయో, అప్పుడు ఏ సవాళ్లు ఎదురయ్యాయో, ఏ ఘర్షణలు జరిగాయో, వీటిలో ఎవరు గెలిచారో, ఎవరు ఓడారో ఉపాధ్యాయులకు వివరించి చెప్పాల్సిన పనిలేదు. ఈ మలుపులన్నింటా గొప్ప గురువులు ఏ పాత్రను పోషించారో, ఎన్ని కష్టాల్ని కొనితెచ్చుకొని తమ గురు స్థానాన్ని భద్రం చేసుకున్నారో వారికి బోధించాల్సిన అవసరం అంతకన్నా లేదు. గురువులు స్వాధ్యాయం (ప్రపంచాన్ని తెలుసుకోవడం) నుంచి దూరం కానంతకాలం, ప్రవచనం (బాధ్యతగా బోధించడం) నుంచి పలుచబడనంతకాలం వారి స్థానం పదిలంగానే వుంటుంది. కాకుంటే కాల పరీక్షకు తట్టుకోవాలి. "తాము గురువులం సుమా!" అని అనుక్షణం గుర్తుంచుకోవాలి. విశాల ప్రపంచంలోని విమోచనా శక్తులన్నిటితో మమేకం కావాలి.

చదువుల్లో అంతరాలు - గురువుల్లో అంతరాలు

మనం విశ్వగురువులమనీ, మూడవ ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నామని ఎన్ని గొప్పలు చెప్పుకుంటున్నా ప్రపంచంలోని నిరక్షరాస్యుల్లో సింహభాగం మనవాళ్లే! కనీసం సగానికి సగం మందికి అక్షర జ్ఞానం అందివ్వడమే గగనంగా వున్న చదువులు మనవి. మన సామాజిక ఆర్థిక అంతరాల్నీ, అసమానతల్నీ మన విద్య మరింత స్థిరపరుస్తోంది. అందరు పిల్లలు కలిసి ఒకే చోట, ఒకే చదువు చదువుకునే కామన్ స్కూల్ అంటూ మనకు లేదు . "ఎంత ఆర్థిక స్థోమత వుంటే అంత మంచి చదువు" అనే విద్యానీతి మనది.

ఈ అంతరాలు సహజంగానే ఉపాధ్యాయుల్లో కూడా ప్రతిఫలిస్తున్నాయి. ఒకటే చదువు చెబుతున్న ప్రభుత్వ, ప్రైవేటు టీచర్ల వేతనాల మధ్య పోలికే లేదు. వారిద్దరి స్వేచ్ఛా స్వాతంత్రాలు, సామాజిక హోదా ఏమాత్రం ఒకటి కావు. యునెస్కో ఏ అంతరాలు టీచర్ల మధ్య వుండరాదని అరవై ఏళ్ల ముందు చెప్పిందో అవి అప్పటికీ ఇప్పటికీ ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి తప్ప తగ్గలేదు. టీచరు మార్కెట్లోకి వచ్చి సరుకుగా నిలబడ్డాక అతన్ని బజారులో నిలబెట్టి వేలం వెయ్యడంలో వైపరీత్యం ఏముంటుంది? క్రమంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో పిల్లలు తగ్గుతున్నారు. ప్రైవేట్‌లో పెరుగుతున్నారు. ఈ మధ్య ఇది మరీ వేగం పుంజుకుంది. దీన్ని సాకుగా చూపి మొత్తం వ్యవస్థనే ప్రభుత్వాలు కుదిస్తున్నాయి. దీంతో మంచి వేతనాలు, పని సౌకర్యాలు గల ఉపాధ్యాయ వర్గం బాగా తగ్గిపోతోంది. బతకలేని బడిపంతుళ్ళు మళ్ళీ పెరిగిపోతున్నారు.

సాంకేతికత.. కొత్త ధోరణులు

విద్యా రంగంలోకి జొరబడ్డ సాంకేతిక విప్లవం కూడా ఈ మధ్య కొత్త ధోరణులకు తెర తీస్తోంది. క్రమంగా ఇది ఉపాధ్యాయుడిని పక్కకు నెట్టి యాంత్రిక విద్యను తరగతి గదిలో ప్రతిష్టిస్తోంది. న్యాయంగా అయితే ఈ సాంకేతికత మన చదువుల్ని సరళతరం చేసి ఉండాలి.

ఉపాధ్యాయుడిని మరింత శక్తిమంతుడిని చేసి, పిల్లలకు సన్నిహితుడిని చేసి వుండాలి. దీనికి బదులు గురుశిష్యుల మధ్య ఇది అడ్డుగోడగా నిలబడుతోంది. కృత్రిమ మేధ కూడా తోడైతే అది మొత్తంగానే మన చదువుల్ని ఏ తీరాలకు చేరుస్తుందో చూడాల్సి వుంది. అప్పుడు గురువు స్థానం పెద్ద ప్రశ్నార్థకం అవుతుందేమోనని భయమేస్తోంది.

- విఠపు బాల సుబ్రహ్మణ్యం, విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ

బాలల రక్షణపై ప్రత్యేక శ్రద్ధ

నేను 2001 డిఎస్‌సి ఉపాధ్యాయురాలుగా విధుల్లో చేరాను. విద్యార్థులకు సృజనాత్మక బోధనలు అందిస్తున్నాం. పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించటంతోపాటుగా భవిష్యత్‌లో ఏదైనా సాధించగలమనే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నాం. గత మూడేళ్లుగా మా పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణతా ఫలితాలను సాధిస్తున్నాం. ఎస్‌సిఇఆర్‌టి ద్వారా తొమ్మిదో తరగతి ఫిజిక్స్ భౌతిక రసాయనశాస్త్రం టెక్ట్‌బుక్ రూపకల్పనలో భాగస్వామిగా ఉన్నా. టిఎల్‌ఎం, పీరియాడికల్ టేబుల్స్ మూలకాల వర్గీకరణ వంటి అంశాలపై నేను తయారు చేసిన ప్రాజెక్టులకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించి 'గురుశాల' అవార్డు దక్కింది. బాలలరక్షణపై అవగాహనా కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహిస్తున్నాం. ఎన్ఐడిఎం ద్వారా విజయవాడలో జరిగే కార్యక్రమాల్లో నేను పాల్గన్నా. ఏటేటా మా విద్యార్థులు ట్రిపుల్ ఐటిల్లో సీట్లు సాధిస్తున్నారు.

- బూరవల్లి విజయభారతి, గ్రేడ్-2 హెడ్‌మాస్టర్, నేలబొంతు జిటిడబ్ల్యుఎజి హైస్కూల్, మెళియాపుట్టి, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

బాధ్యత మరింత పెరిగింది

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపిక కావడంతో నాపై మరింత బాధ్యత పెంచింది. ఇంకా మెరుగైన విద్యాబోధన లక్ష్యంగా ముందుకు సాగుతాను. ఉత్తమ విద్యార్థులను తీర్చి దిద్దుతాను. హిందీ భాష జాతీయ భాష. భాష బోధనలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాటలు, నృత్యాలు, కవితలు, అంత్యాక్షరి వంటి సృజనాత్మక బోధన సాగిస్తున్నాను. భాషపై పట్టు వచ్చేలా తీర్చిదిద్దుతున్నాను. పదో తరగతిలో విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తున్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలకు ప్రాధాన్యత ఇస్తున్నానుం.

- తిమ్మరాజు నీరజ, అంధవరపు వరాహనరసింహం మున్సిపల్ హైస్కూల్, శ్రీకాకుళం, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధిస్తున్నాను. స్లో లెర్నర్స్‌పై ప్రత్యేక దృష్టిపెట్టి పెట్టి మెరుగైన మార్కులు సాధించేలా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాను. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో సృజనాత్మకత ఎక్కువ. వారిలో సామర్థ్యాలు వెలికితీయడం బాధ్యతగా పనిచేస్తున్నాను. ప్రతి విద్యార్థిపైనా వ్యక్తిగత పర్యవేక్షణ లక్ష్యంతో పనిచేస్తున్నాను. ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా తోటి ఉపాధ్యాయులతో సమిష్టిగా విద్యా ప్రగతికి కృషి చేస్తున్నాను. ఉత్తమ మానవ వనరులను తీర్చిదిద్దడం నా ముందున్న లక్ష్యం. విద్యార్థి దశలో ప్రాథమిక విద్య అత్యంత కీలకం.

- డాక్టర్ కూర్మాన అరుణకుమారి, బూటుపేట, జి.సిగడాం, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

విరాజిల్లుతున్న విద్యారంగం

- అందుబాటులో ఎల్‌కెజి నుంచి పిజి విద్య
- వైద్య, వ్యవసాయంతో పాటు సాంకేతిక కోర్సులు లభ్యం
- అందుబాటులో ప్రొఫెషనల్ కోర్సులు
- విద్యాభివృద్ధిలో తమవంతు పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయలోకం

సిక్కోలులో విద్యారంగం విరాజిల్లుతోంది. 1990 దశకంలో ఉన్నత విద్య చదువులు, మెరుగైన చదువుల కోసం ఇతర ప్రాంతాల వైపు చూసే పరిస్థితి ఉండగా, ప్రస్తుతం జిల్లాలోనే ఆ రకమైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఎల్‌కెజి నుంచి పిజి వరకు ఇక్కడే చదువుకునే అవకాశాలు లభించాయి. ఇంజినీరింగ్, వైద్యం, వ్యవసాయం, సాంకేతిక కోర్సులు అభ్యసించేందుకు అవకాశం ఏర్పడింది. ప్రైవేట్ భాగస్వామ్యం పెరగడమూ కొంతమేర అవకాశాలను పెంచింది. విద్యార్థులు వారి సౌకర్యాన్ని బట్టి ప్రైవేటు కళాశాలల్లో చేరి తమ లక్ష్యాలను కొనసాగించడానికి దోహదపడింది. ప్రభుత్వ రంగమైనా, ప్రైవేటు రంగమైనా విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా మారింది.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేట్ రంగంలో పాఠశాలల సంఖ్య క్రమేణా పెరుగుతున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు పదో తరగతి వరకు చదుకునే అవకాశం అందుబాటులోకి వచ్చింది. మరోవైపు ప్రయివేట్ పాఠశాలలు కూడా ఉండడంతో తల్లిదండ్రులు తమకు నచ్చిన పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. జిల్లాలో మొత్తం జిల్లాలో 248 ఫౌండేషన్ స్కూల్స్, 1620 బేసిక్ పాఠశాలలు ఉన్నాయి. వీటితోపాటు 391 స్కూల్స్ మోడల్ ప్రైమరీ స్కూల్స్, 420 ఉన్నత పాఠశాలలు, 198 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రైవేట్ రంగంలో 81 ప్రాథమిక పాఠశాలలు, 131 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కళాశాల విద్య కూడా చేరువలో ఉంది. జిల్లాలో మొత్తం 162 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 78, అన్ ఎయిడెడ్ కళాశాలలు 84 ఉన్నాయి.

విశ్వవిద్యాలయం ఏర్పాటుతో ఉన్నత విద్యకు అవకాశం

ఎచ్చెర్లలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఏర్పాటుతో జిల్లాలోని విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశం కలిగింది. తొలుత 1977-78లో పోస్టు గ్రాడ్యుయేషన్ సెంటర్‌గా ఉన్న విద్యాలయాన్ని 2008లో యూనివర్శిటీగా అప్‌గ్రేడ్ చేశారు. అప్పట్నుంచి విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటీకి వెళ్లకుండానే ఉన్నత చదువులకు అవకాశం కలిగింది. అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ, పిజి, పిహెచ్‌డి, ఆర్ట్స్, సైన్స్, కామర్స్, లా కోర్సులతో పాటు బిఇడి కోర్సులు చదివే అవకాశం అందుబాటులోకి వచ్చింది. విద్యార్థులకు ఉపాధి కలిగించే రూరల్ డెవలప్‌మెంట్ సోషల్ వర్క్ జర్నలిజం ఇంజినీరింగ్ బయోటెక్నాలజీ కోర్సులు చదివే అవకాశం లభించింది.

జిల్లాకే తలమానికంగా రిమ్స్ వైద్య కళాశాల

రాజీవ్‌గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) జిల్లాకే తలమానికంగా నిలిచింది. 2008లో వంద సీట్లతో ప్రారంభమైన రిమ్స్ ప్రస్తుతం 150 సీట్లకు చేరింది. కళాశాలలో ఎంబిబిఎస్, ఎమ్‌డి లేక ఎంఎస్ కోర్సులు అందిస్తోంది. నీట్‌లో మంచి

ర్యాంకు దక్కించుకున్న వారు జిల్లాలోనే చదువుకునే అవకాశం లభిస్తోంది.

నైరలో రాష్ట్రంలోనే ప్రతిష్ఠాత్మక వ్యవసాయ విశ్వవిద్యాలయం

రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మక వ్యవసాయ విశ్వ విద్యాలయం శ్రీకాకుళం మండలం నైరాలో 1989 ఆగస్టు ఏడో తేదీన ఏర్పాటు చేశారు. ఇంటర్ తర్వాత అధికశాతం మంది విద్యార్థులు వ్యవసాయ కోర్సులపై మక్కువ చూపడంతో విశ్వ విద్యాలయం ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వ్యవసాయ కోర్సు అభ్యసించేందుకు సుదూర ప్రాంతంలోని బాపట్లకు వెళ్లాల్సి రావడంతో విద్యార్థులు తీవ్ర వ్యయ ప్రయాసలకు లోనవ్వడంతో అప్పట్లో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ కోర్సుల్లో డిగ్రీ, పీజి విద్యార్థులను తయారు చేయడంతో పాటు వ్యవసాయ సాంకేతిక విజ్ఞానం కేంద్రంగా, తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తోంది. ఎపిఇఎపి సెట్‌లో అగ్రికల్చర్ విభాగంలో ఉత్తమ ర్యాంకు సాధిస్తే వ్యవసాయ విద్యాభిలాషులు ఇక్కడే ఉండి చదువుకునే అవకాశం దొరుకుతోంది.

పెరిగిన ప్రైవేటు భాగస్వామ్యం

జిల్లాలో ప్రభుత్వరంగంతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలూ విద్యారంగం అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషిస్తున్నాయి. పది, ఇంటర్ ఫలితాల్లో ప్రయివేట్, పాఠశాలలు, కళాశాలలు సాధించిన ఉత్తీర్ణతా ఫలితంగా రాష్ట్రంలో ఒక్కోసారి జిల్లా అత్యుత్తమ స్థానాలను సొంతం చేసుకుంటున్నాయి. కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నారు. మంచి ఫలితాలు సాధించడంతో పాటు నిరుద్యోగులైన ఉపాధ్యాయులకు కార్పొరేట్ సంస్థలతో పోలిస్తే అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్నారు.

అందుబాటులోకి ప్రొఫెషనల్ కోర్సులు

జిల్లాలో ప్రాథమిక విద్య నుంచి పిజి వరకు కళాశాలలతో పాటు ప్రొఫెషనల్ కోర్సులూ అందుబాటులోకి వచ్చాయి. జిల్లాలో బిఇడి డైట్, పాలిటెక్నిక్ వంటి 57 స్పెషల్ ఎడ్యుకేషన్ సంస్థలు ఉన్నాయి. వీటి ద్వారా వేలాది మంది శిక్షణ తీసుకుని ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో ఉపాధి పొందుతున్నారు.

సవాళ్లను ఎదుర్కొంటున్న ఉన్నత విద్య

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఉన్నత విద్య సవాళ్లను ఎదుర్కొంటున్నదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.ఎస్.ఎన్.స్వామి అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ పూర్వం గురు ఆశ్రమాల్లో విద్యను అభ్యసించి విద్యార్థులు జ్ఞానాన్ని సమపార్జించేవారని, అదే అసలైన విద్య అని అన్నారు. గతంలో ఉండే మూడు భాషల ఫార్ములా కనుమరుగైందని ఆవేదన వ్యక్తం చేశారు. దక్షిణాదిలో తెలుగు భాష కనుమరుగయ్యే ప్రమాదంలో పడిందని అన్నారు. 30 శాతం కంటే తక్కువ భాష ఉపయోగించినట్లయితే ఆ భాష ప్రమాదంలో పడినట్లేనని అన్నారు. ఇంగ్లీషు భాషపై మోజులో పడి మాతృ భాషను మరుస్తున్నారని, మాతృభాషలోనే బోధన ఉత్తమమైనదని అన్నారు. ఇంజినీర్లు, డాక్టర్లు శాస్త్రవేత్తలను తయారు చేసేది ఒక్క గురువేనని తెలిపారు. కానీ, నేడు ఏ పిల్లాడిని అడిగినా డాక్టర్, ఇంజినీర్, సైంటిస్ట్ అవుతానని అంటున్నారే గాని, ఉపాధ్యాయ వృత్తి వైపు ఎవరూ మొగ్గు చూపడం లేదని అన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ఫార్ములా ప్రకారం సింగిల్ సబ్జెక్టు పెట్టడం జరిగిందని, గతంలో మూడు సబ్జెక్టులు ఉండేవని తెలిపారు. నిరుద్యోగులు పెరగకుండా డిగ్రీతోపాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉండాన్నారు. కానీ, దానికి సరిపడా హ్యూమన్ రిసోర్సు లేవని అభిప్రాయపడ్డారు. సైన్స్ గ్రూపులు ప్రారంభించడానికి భవనాలు మౌలిక సదుపాయాలు కరువయ్యాయని అన్నారు.

- ఎన్.ఎస్.ఎన్ స్వామి, డిగ్రీ ప్రభుత్వ కళాశాల

గురువులు ఆదర్శం

గురువుల కృషితో ఉపాధ్యాయుడుని అయ్యాను. నా భవిష్యత్‌కు ఉన్నతికి కారకులైన గురువులందరికీ పాదాభివందనం. ముఖ్యంగా కొత్తూరు గీతాంజలి స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న సమయంలో హెడ్ మాస్టర్ గోపాల్‌దాస్ మాలాంటి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారు. క్రమశిక్షణమైన జీవితం అలవాడటానికి మా గురువు చూపిన మార్గదర్శకమే ఆదర్శం. మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు గురువులు చేస్తున్న కృషిని ఎన్నటికీ మరువలేం. గురుతుల్యులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

- పి.కిషోర్‌కుమార్, ప్రిన్సిపాల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, శ్రీకాకుళం

ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి

టెక్కలి, పలాస డివిజన్ల ఉప విద్యాశాఖాధికారి విలియమ్స్

ప్రజాశక్తి- టెక్కలి

పేద విద్యార్థులకు అందుబాటులో ఉండే ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి సాధించే దిశగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా సంస్కరణలు ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లోనూ పటిష్టంగా అమలు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని టెక్కలి, పలాస డివిజన్ల ఉపవిద్యాశాఖాధికారి పి.విలియమ్స్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. ఇప్పటికే విద్యారంగంలో వచ్చిన నూతన మార్పులను ఉపాధ్యాయులు అవగాహన చేసుకున్నారని అన్నారు. వీటిని తరగతి గదిలో అమలుజేసే ప్రక్రియపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శిక్షణలు కూడా ప్రభుత్వం అందించిందని అన్నారు. వీటిని అమలుజేసే విధానంలో భాగంగా పర్యవేక్షణ కూడా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చేపడుతున్నారని అన్నారు. డిజిటల్ విద్యాబోధన విధంగా విద్యారంగం దూసుకెళ్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యకోసం వచ్చే విద్యార్థి భవిష్యత్‌లో జీవనాన్ని ఎలా పొందుతారో అనేదానిపై ఆలోచనా విధంగా బోధనలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం అందించే విద్యా సౌకర్యాలు అన్నీ విద్యార్థులకు అందించామన్నారు. పాఠశాలల క్లస్టర్ సముదాయాలు నిర్వహణపై పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు. పరీక్షలు నిర్వహణలో భాగంగా విద్యార్థులకు అందించే పుస్తకాలు పాఠశాల ఆవరణలోనే ఉండేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు. బోధనలో మార్పులు చేసుకుంటూ... ఉపాధ్యాయులు అవగాహన చేసుకుని వాటిని తరగతి గదిలో అమలుజేస్తున్నారని అన్నారు. గడచిన విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో డివిజన్ ముందంజలో ఉందన్నారు. ఇందుకు కృషి చేసి శ్రమించిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు అభినందిస్తూ... ఈ ఏడాది పదో తరగతి ఫలితాలు మెరుగుకు మొదటి నుంచే ప్రణాళిక రూపొందించామన్నారు. వీటి ప్రకారం వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నామని చెప్పారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహణ కూడా చేపడుతున్నామన్నారు. రోజూ సబ్జెక్టు వారీగా ప్రత్యేక తరగతులు చేపడుతున్నామన్నారు.

ఆమె బోధన ఆదర్శనీయం

టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌తో బోధిస్తున్న మాధవి బెహరా

కంచిలి: ప్రభుత్వ పాఠశాలలు అంటే ఉపాధ్యాయులు సక్రమంగా రారని, సక్రమంగా బోధించరని అపోహలు నిండి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వ నిధులు సరిపోక పోయినా తన సొంత డబ్బులు సైతం వెచ్చించి, విద్యార్థుల ప్రగతికి కృషి చేస్తున్న మండలంలోని మకరాంపురం పాఠశాల ఉపాధ్యాయురాలు మాధవి బెహరా పలువురు ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తుంది. ఉపాధ్యాయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఆమె, బోధనను కేవలం వృత్తిగా కాకుండా భావితరాలకు మంచి భవిష్యత్‌ను అందించే బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగుతూ అందరి అభిమానాలను పొందుతున్నారు. తండ్రి ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. తనే సొంతంగా విద్యార్థులకు అవసరమైన టిఎల్ఎం మెటీరియల్‌ను తయారు చేసి, బోధన చేస్తుంటారు. పాఠ్యాంశాలకు అనుగుణంగా బొమ్మలు, గుర్తులు తయారు చేసి కృత్యాధార బోధన చేయడం ఆమె ప్రత్యేకత. పిల్లలకు సులువుగా అర్థమయ్యేటట్లు చెప్పడం సాంకేతికతను సైతం వారికి అర్థమయ్యే రీతిలో బోధించడంతో పిల్లల్లో ఆమెపై అభిమానాన్ని పెంచింది. ప్రస్తుతం ఆమె పనిచేస్తున్న పాఠశాలలో గతంలో 15 మంది వరకు విద్యార్థులు ఉండగా, ప్రస్తుతం 39 మంది వరకు ఉన్నారు.

విద్యార్థులకు ప్రియమైన మాస్టారు

విద్యార్థులకు వివరిస్తున్న ముకుందరావు

కంచిలి: సామాన్య, మధ్య తరగతి కుటుంబాలే అధికంగా ఉన్న ఎస్.ఆర్.సి. పురంలో ఎక్కువ మంది తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలోనే చదివిస్తుండేవారు. ప్రభుత్వ పాఠశాలల్లో సక్రమంగా చెప్పడం లేదని వారి మాట. అటువంటి పరిస్థితుల్లో ఇటీవల ఉపాధ్యాయుడిగా వచ్చిన పొల్లాయి ముకుందరావు మాస్టారు, హెచ్ఎం దీవెన రాణి సహకారంతో పాఠశాలకు కొత్త రూపాన్ని తెచ్చారు. ముందుగా గ్రామస్తులతో మాట్లాడి వారిలో పాఠశాల పట్ల మంచి అభిప్రాయం కలిగేలా చేశారు. పాఠశాలకు మంచి భవనాలు, ఇతర సౌకర్యాలు ఉన్నాయని, దాతల సహకారం తోడైతే మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని చెప్పాడు. కొంతమంది దాతలు ముందుకు రావడంతో ప్రైవేట్ పాఠశాల మాదిరిగా అందరూ విద్యార్థులకు గుర్తింపు కార్డులు ఏర్పాటు చేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, బోధనపై దృష్టి సారించారు. తానే మెటీరియల్ తయారు చేసి, విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన చేయడంతో తక్కువ సమయంలోనే పాఠశాల రూపురేఖలు మారాయి. దీంతో గతంలో 25 మంది వరకు ఉన్న విద్యార్థులు ప్రస్తుతం 49 మందికి చేరారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో మాన్పించి ఇక్కడ చేర్పించారు అంటే మాస్టారు చేసిన మార్పు అర్థం చేసుకోవచ్చని పలువురు ముకుందరావు మాస్టారుని అభినందిస్తున్నారు.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
Happy Teacher's Day
ఎస్. రాధాక్రిష్ణ
Hed Master, ZPH School
మబగాం
ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, పోలాకి

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సమాజ దిక్సూచీలుగా బావి, భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
టి. రామన్నాయుడు
PS., HM
మోడల్ ప్రైమరీ స్కూల్, మామిడిపల్లి, పలాస మండలం.
కిషోర్ కుమార్ పాత్రో
మోడల్ ప్రైమరీ పాఠశాల, బారిగాం, మందస మండలం, ప్రధాన కార్యదర్శి, PRTU మందస మండలం

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
యల్. సూర్య ప్రకాశ్‌రావు
ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది
ZPH స్కూల్, దోకులపాడు, వజ్రపుకొత్తూరు మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సర్పంచ్, స్కూల్ విద్యాకమిటి చైర్మన్ మరియు గ్రామ ప్రజలు
ప్రాథమికోన్నత పాఠశాల
దూకులపాడు, నరసన్నపేట.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
Happy Teacher's Day
ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తాళభద్ర, పలాస మండలం.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది, బొడ్డపాడు,పలాస మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
UTF
నరసన్నపేట మండల శాఖ, నరసన్నపేట మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సమాజ దిక్సూచీలుగా బావి, భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రమేష్ కుమార్ పాణిగ్రాహి
P.R.T.U
AP రాష్ట్ర ఉపాధ్యక్షులు
ఏదూరు దాలిబందు
P.R.T.U అధ్యక్షులు, సోంపేట మండలం.

గురుపూజోత్సవ శుభాకాంక్షలు
గురువు విద్యతో పాటు విచక్షణ కూడా నేర్పిస్తాడు. అవిచక్షణే మనల్ని మంచి వైపు నడిపిస్తుంది. ఈ విచక్షణ పాఠ్య పుస్తకాల్లో ఉండదు. ఉపాధ్యాయుడి గుండెల్లో ఉంటుంది. మనఃపూర్తిగా పాఠాలు చెప్పే ప్రతి ఉపాధ్యాయులకు అధ్యాపకులకు గురుపూజోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థులు
గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, పలాస.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సమాజ దిక్సూచీలుగా బావి, భవిష్యత్తు తరాలను సత్ప్రవర్తులుగా తీర్చి దిద్దే గౌరవ మండల విద్యాశాఖాధికారులకు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీ సిబ్బందికు మా హృదయపూర్వక ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఎల్. కరుణాకర్ P.S., H.M
జి. తులసీదాస్, SGT
బి. వెంకటరమణ, SGT
పి. క్రిష్ణారావు, SGT
వి. అనిల్, SGT
మండల పరిషత్ మోడల్ ప్రైమరీ స్కూల్
కంబాల రాయుడుపేట, వజ్రపుకొత్తూరు మండలం.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రాజాన పరమేశ్వరరావు,
MA, B.Ed .
UTF పూర్వ జిల్లా కార్యదర్శి, ZPH స్కూల్, కృష్ణాపురం, మందస మండలం.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సాహుకారి గోవిందరావు
సెకండరీ గ్రేడ్ టీచర్, M.P.P స్కూల్, తెలుగు, బ్రాహ్మణ కొర్లాం, సోంపేట మండలం.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
Happy Teacher's Day
యు. రామనాధరావు
ప్రధానోపాధ్యాయులు
మరియు ఉపాధ్యాయ సిబ్బంది
ఎం.సి.హెచ్. స్కూల్, బలగ, శ్రీకాకుళం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఎం. అనిల్ కుమార్ Grade-2 HM
డి. నూకరాజు SA., Maths
ఎం. వసంతరావు SA., Maths
డి. రవికుమార్ SA., BS
బి. ప్రసాద్‌రావు SA., PS
పి. కిషోర్ SA., SS
వి. అమర్ SA., Hindi
బి. మురళీధర్ SA., Telugu
ఎస్. కూర్మారావు SA., English
పి. మనీషా PGT
ZPH స్కూల్ ఇసకలపాలెం, సోంపేట మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఎస్. రాజేశ్వరి HM
ఎస్. హరి శంకరరావు SA., PS
టి. తేజేశ్వరరావు SA., Maths
మోతీలాల్ S.A., PD
కె. షర్మిల SA., Telugu
బి. హరికృష్ణ SA., Hindi
పి. సత్యవతి SA., SS
బి. సూర్యనారాయణ SA., SS
పి. బాబూరావు Rtd. Teacher
జిల్లా పరిషత్ హైస్కూల్
కర్తలపాలెం, సోంపేట మండలం.

బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే నందిగాం మండలం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
పి. గవిరేష్
ప్రధానోపాధ్యాయులు, జయపురం
డి. ప్రకాశరావు
డిప్యూటీ వార్డెన్, జయపురం
ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల
జయపురం, నందిగాం మండలం.

విద్యార్థులు హక్కులను తెలుసుకోవాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

విద్యార్థినీ విద్యార్థులు హక్కులను తెలుసుకుని చదువుకోవాలి. ఉపాధ్యాయులపై పిల్లలకు గౌరవభావం పెరగాలి. దీనిని పెంచే బాధ్యత పిల్లల తల్లిదండ్రులపై ఉంది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ భావితరానికి పునాదులు వేసి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. కఠిన చట్టాలను ఆసరాగా చేసుకుని కొందరు దుర్వినియోగం చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఇంటి వద్ద సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి. విద్యార్థులపై తరచూ తల్లిదండ్రులు దృష్టిసారించాలి.

- ఆర్.విజయకుమారి, డిప్యూటీ డిఇఒ, శ్రీకాకుళం

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ఎన్నో ఏళ్లగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి. ఉపాధ్యాయుని స్థానం తల్లిదండ్రుల తరువాత ప్రాముఖ్యమైనది. సమాజ నిర్మాణంలో కీలకమైంది. దేశాభివృద్ధికి, వ్యక్తి అభివృద్ధికి ఉపాధ్యాయుడి మార్గదర్శనం. విద్యార్థుల విజయానికి, సమాజాభివృద్ధికి మార్గదర్శిగా ఉపాధ్యాయుని సేవలు గుర్తించాలి. కొత్త విద్యా విధానాలు, ఆన్‌లైన్ విద్య, టెక్నాలజీ వినియోగం ఉపాధ్యాయులకు కొత్త సవాళ్లు. ప్రభుత్వాలు కూడా ఉపాధ్యాయులకు ప్రోత్సాహం, గుర్తింపు, విధాన మార్పులు వంటి అంశాలపై దృష్టి పెట్టాలి. విద్యారంగంలోని సమస్యలపై ప్రభుత్వాలు, సమాజం గమనించి, ఉపాధ్యాయులకు మరిన్ని అవకాశాలు, వనరులు, మర్యాద, ఉపాధి భద్రత కల్పించాలి. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగానైనా సుదీర్ఘకాలంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరణ చేయడం, మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ ఖాతాల వంటి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. ఉపాధ్యాయ సంఘం తరపున, ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి, వారి సముచిత గౌరవాన్ని పెంపొందించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉపాధ్యాయుల కృషి వల్లే సమాజం, విద్యార్థులు ఎదుగుతారు. వారికి మరింత గౌరవం, పరిరక్షణ, ఉజ్వల భవిష్యత్‌కు సన్నద్ధంగా ఉండడమే ఇంతటి ఉత్సవ ఆవశ్యకత.

- మజ్జి మదన్‌మోహన్, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు

ఉపాధ్యాయులపై గౌరవభావం పెరగాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ఉపాధ్యాయులపై పిల్లలకు గౌరవభావం పెరగాలి. రానురాను పాఠ్యాయులపై విద్యార్థులకు గౌరవం తగ్గుతుంది. దీనిని పెంచే బాధ్యత పిల్లల తల్లిదండ్రులపై ఉంది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప తత్వవేత్త. రాజకీయ నాయకులు, భారతరత్న అవార్డు గ్రహీత, భావితరానికి పునాదులు వేసి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతులను వెలిగించే గురువులకు గౌరవించడం పిల్లలు సంప్రదాయం. విద్యార్థుల్లో క్రమశిక్షణ కొరవటానికి ప్రస్తుతం తీసుకున్న చట్టాలే కారణం. కఠిన చట్టాలను ఆసరాగా చేసుకుని కొందరు దుర్వినియోగం చేస్తున్నారన్నారు. దీంతో విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టడం ఉపాధ్యాయులు విఫలమవుతున్నారు. కేవలం బోధనకే పరిమితం అవుతున్నారు. దీనిపై పున:సమీక్షించాల్సిన అవసరం ఉంది.

- కె.పద్మావతి, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర కార్యదర్శి

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ప్రభుత్వాలు మారినా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నారు. పాత పెన్షన్ విధానం కచ్చితంగా అమలు చేయాలి. సిపిఎస్ రద్దు చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణకు నిధులు పెంచాలి. ఎప్పటికప్పుడు బిల్లు

చెల్లించాలి. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి. అన్ని పాఠశాలల్లో రన్నింగ్ నీటి సౌకర్యం, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం వంటివి కల్పించాలి. ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన విద్య అందించాలంటే కచ్చితంగా విద్యార్థుల సంఖ్యకు సరిపడే విధంగా ఉపాధ్యాయులు ఉండాలి. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు కేటాయింపులు పెంచాలి.

- బమ్మిడి శ్రీరామ్మూర్తి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

నూతన విధానంతో ప్రభుత్వ విద్య నిర్వీర్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ రంగంలో విద్యను నిర్వీర్యం చేయడానికి చాలా శక్తులు పనిచేస్తున్నాయి. నెపం ఉపాధ్యాయులపై నెట్టేసి నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. మరోవైపు ఉపాధ్యాయుల పాత్రను ప్రశ్నించే తత్వాన్ని సమాజంలో విషపు ప్రచారాన్ని చేస్తూ పాఠశాలలో భౌతిక వసతులతో పాటు ఉపాధ్యాయుల సంఖ్య, శాస్త్రీయమైన కర్ర్యులం, శాస్త్రీయమైన బోధన, అభ్యసన, మూల్యాంకన విధానాలు

అమలు పరిచే పరిస్థితులు కల్పించకుండా అశాస్త్రీయ బోధనను విద్యారంగంలోకి చొరబడే పరిస్థితికి తలుపులు తెరుస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలల్లో చదవుతున్న విద్యార్థులు ఏ మీడియంలో చదువుతున్నారో చెప్పలేని పరిస్థితి ఉంది. దీనికితోడు ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి శాస్త్రీయంగా లేదు. సర్దుబాటు పేరుతో ఉన్న ప్రభుత్వ స్కూళ్లను మూసివేసే విధానాలు అమలు చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాలలో కనీసం తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలి. కానీ ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలల్లో బోధన ఎలా సాధ్యమవుతుంది.

- ఎల్.బాబూరావు, జిల్లా అధ్యక్షులు, యుటిఎఫ్

బుక్‌లెట్లను ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి- మందస

విద్యా వ్యవస్థలో పేరుకుపోయిన అనేక సమస్యలకు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. విద్యార్థులకు ఇచ్చే అసెస్మెంట్ బుక్ లెట్లను ఉపసంహరించుకోవాలి. ఒక్కో విద్యార్థికి, ఒక్కో సబ్జెక్టు చొప్పున ఇచ్చే వందలాది పుస్తకాలు ఉపాధ్యాయుల బోధనకు పెనుభారం కానున్నాయి. అధిక సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నాయి. తద్వారా విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేకూరనుంది. తెలుగులో చదువుకునే విద్యార్థులకు తెలుగు మాధ్యమం లేకపోవడం తెలుగు జాతికి అవమానకరం. విద్యార్థి ఏ మాధ్యమంలో చదువుకోవాలనేది ప్రభుత్వాలు నిర్ణయించడం సరైనది విధానం కాదు. సమాంతర మీడియం కొనసాగించాలి. యాప్‌ల భారం తగ్గిస్తామంటూ చెప్పునే మరోవైపు ఒకే యాప్‌లో అనేక యాప్‌లను ఇన్సర్ట్ చేసి కొత్తగా సస, స్వచ్ఛాంద్ర, యోగాంధ్ర, మెగా పేరెంట్ మీటింగ్ వంటి కార్యక్రమాల వివరాలను అప్‌లోడ్ చేసే బోధనేతర కార్యక్రమాలను తగ్గించాలి.

- దాసరి ఈశ్వరరావు, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి, మందస

ఉపాధ్యాయులు అక్షర కార్మికులు

జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికులు ఉపాధ్యాయులు. అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు. శిశువు లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే. గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్య దేవోభవ అన్నారు. ఇంతటి ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, గురువు జాతి గౌరవాన్ని లోకానికి చాటి చెప్పిన మన దేశ రెండో రాష్ట్రపతి, మేధావి, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించింది. ఏటా సెప్టెంబరు 5న గురువులను గౌరవించుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ నేపథ్యంలో గురువు గొప్పదనం గురించి తెలుసుకోవడం మనందరి బాధ్యత.

- రమేష్ కుమార్ పాణిగ్రాహి, పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, సోంపేట

బోధనకే పరిమితం చేయాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

విద్యారంగం ప్రాధాన్యతను ప్రభుత్వం గుర్తించాలి. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి. బోధనలకు మాత్రమే ఉపాధ్యాయులను పరిమితం చేయాలి. పాఠశాలల్లో మౌలిక వసులు పెరగాలి. ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల ఆకర్షించాలి.

విద్యార్థుల సంఖ్యకు తగ్గ ఉపాధ్యాయుల అవసరం. కూటమి ప్రభుత్వం ఏర్పాటై 18 నెలలు పూర్తయినా ఉపాధ్యాయులకు ఎటువంటి ఆర్థిక ప్రయోజనం చేకూర లేదు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి.

- తంగి మురళి, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ప్రస్తుతం విద్యారంగంలోని సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. బోధన నాణ్యత కేలకం. బాధనేతర పనులకు ఉపాధ్యాయులను ఉపయోగించడం వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటాయి. ఇది మంచిది కాదు. కేవలం బోధన బలోపేతంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించడం సాధ్యం. యాప్‌ల నిర్వహణ ఉపాధ్యాయులపై భారం పడుతుంది. పాఠశాలల ప్రగతికి నిపుణుల కమిటీల సూచనలు పాటించి, ప్రగతికి కృషి చేయాలి.

- సంపతిరావు కిషోర్ కుమార్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

ప్రమాణాలతో కూడిన విద్య అవసరం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

విశ్వ విద్యాలయాల్లో ప్రమాణాలతో కూడిన విద్య అవసరం. రాష్ట్రంలో యూని వర్సిటీలో 15 ఏళ్ల నుంచి అధ్యాపకుల నియామకం లేదు. కొత్త కోర్సులు ఏర్పాటు చేయటం లేదు. జాబ్ మార్కెట్ దృష్టిలో పెట్టు కొని కోర్సులు ఏర్పాటు అవసరం. ఉద్యోగ, ఉపాధి కోర్సులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కాంట్రాక్టు, అతిథి, అవుట్ సోర్సింగ్ నియామకాలతో నెట్టుకొస్తున్నారు. విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు తగ్గుతున్నాయి. ప్రభుత్వాలు తేరుకోకపోతే భవిష్యత్‌లో యూనివర్సిటీలు మూతపడతాయి. ఉన్నత విద్య నిర్లక్ష్యం తగదు.

- ప్రొఫెసర్ హనుమంతు లజపతిరాయ్, పూర్వ వైస్ ఛాన్స్‌లర్, బిఆర్ఎయు

ప్రణాళికతో ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి. విద్యార్థులు తమ తల్లిదండ్రులు తర్వాత విద్యాబుద్ధులు నేర్పిన గురువులనే గౌరవించాలి. ప్రణాళికాబద్ధంగా చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు. అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై దృష్టిసారించాలి. సెల్‌ఫోన్లు దూరంగా ఉండాలి. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధ వింటూ ఇంటి వద్ద వాటిని చదుకుంటే ఉన్నత లక్ష్యాలు చేరుకుంటారు.

- ఎం.కృష్ణవేణి, ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, శ్రీకాకుళం

పిఆర్‌సి కమిషన్‌ను నియమించాలి

ప్రజాశక్తి- మందస

ఉద్యోగుల, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలు విడుదల చేయాలి. 12వ పిఆర్‌సి కమిషన్ నియమించి, 30 శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలి. ఉద్యోగ ఉపాధ్యాయులు అప్పై చేసుకున్న ఎపిజిఎల్ఐ, జెడ్‌పిపిఎఫ్ పార్ట్ ఫైనాన్స్ వెంటనే విడుదల చేయాలి. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్నర కావస్తున్నా... ఇప్పటి వరకు ఒక్క ఎడి కూడా ఇవ్వలేదు. దీనిపై ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. మందస మండలంలోనివడ ప్రాథమికోన్నత పాఠశాలలను విలీనం చేసి విద్యార్థులకు ప్రభుత్వ విద్యను దూరం చేయడం అసమంజసం.

- గున్న రమేష్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి

ఆర్థిక సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ప్రభుత్వం పిఆర్‌సి ప్రకటించాలి. ఈ కమిటీ సిఫార్సు మేరకు వేతనాల పెంచాలి. ఐఆర్ బకాయిలు చెల్లించాలి. ఉపాధ్యాయులను బోధన రంగానికి మాత్రమే పరిమితం చేయాలి. సబ్జెక్టు టీచర్లను నియమించాలి. విద్యా బోధనలో నాణ్యత కీలకం. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం పాఠశాల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

- బి.వెంకటేశ్వర్లు, ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కంచిలి

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు, తోటి ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

బెందాళం మల్లేశ్వరరావు
ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది
ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సోంపేట

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

వజ్రపుకొత్తూరు మండల ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

బి. వెంకటరమణ
M.E.O-2,
వజ్రపుకొత్తూరు మండలం.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఇంగుడు లక్ష్మీనారాయణ
Rtd.టీచర్, ఇచ్ఛాపురం నియోజకవర్గ తెలగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, సోంపేట

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

కె. లక్ష్మీనారాయణ
ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ, పాఠశాల సిబ్బంది, Z.P.H స్కూల్, దేవునల్తాడ, వజ్రపుకొత్తూరు మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

శ్రేయోభిలాషి, రణస్థలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఎన్. తారకేశ్వరరావు HM	ఎస్. జగన్నాథరావు SA., Maths	సిమంచలోపతి SA., Maths	డి. వైకుంఠరావు SA., English
రవీంద్ర కుమార్ పాడి SA.,(PS)O	ఐ. తనూజ SA.,(BS)O	తుంబేశ్వర్ చౌదరి SA., (O)	ఎస్. కామేశ్వరరావు SA., English
డి. మోహనరావు SA., SS	కె. హరిత రాణి SA., PS	ఎస్. నారాయణరావు SA., BS	పి. శశి SA.,(SS)O
ఎస్. విజయ SA.,PE	డి. కృష్ణారావు SA.,Telugu	డి. వేణుగోపాల్ SA.,Telugu	ఎ. ఈశ్వరరావు SA.,Maths

ZPH స్కూల్, పాత్తంగి సిరిపురం, మందస మండలం.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

పి. రవికుమార్
ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, మరియు విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలాస.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

గున్న రమేష్ UTF జిల్లా కార్యదర్శి	గుంట కోదండరావు UTF రాష్ట్ర కౌన్సిలర్	కె. మాధవరావు జిల్లా అకాడమిక్ సెల్ కో- కన్వీనర్	
ఆర్. పరమేశ్వరరావు జిల్లా పూర్వపు కార్యదర్శి	జి. సోమేశ్వరరావు మండల గౌరవ అధ్యక్షులు	జగదీష్ బడిత్యా మండల అధ్యక్షులు	డి. ఈశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి
శిష్టు సోమనాథ్ కోశాధికారి	గంట గోపాలకృష్ణ సహాధ్యక్షులు	ప్రియాంక మహారాణా సహాధ్యక్షులు	UTF మందస మండల శాఖ

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

బి. నరసింహులు Grade-2 HM	డి. నాగేశ్వరరావు SA., Maths	టి. మీన కేతనన్ SA., English
ఎస్. రవికుమార్ SA., PS	కె. మీనాక్షి SA., BS	ప్రసాద్ కుమార్ దొల్లై SA., Hindi	ఎ. ఢిల్లీరావు SA., SS
జి. ఈశ్వరరావు SA., PD	ఎం. క్రిష్ణారావు SA., Telugu	

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
పాలవలస, సోంపేట మండలం.

ఇప్పిలి సుబాష్
MPP స్కూల్, కొర్లాయిపేట, సోంపేట మండలం.

బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే సోంపేట మండలం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

వి. శ్రీను
MPP స్కూల్, కొర్లాయిపేట, సోంపేట మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

స్థాపితం : 2001

వికాస్ హైస్కూల్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ, L.K.G. to X Class (E.M)
R.T.C. కాంప్లెక్స్ వెనుక, R.K. నగర్, శ్రీకాకుళం, ఫోన్: 224730
సెల్: 94410 50669

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

కూన మురళీకృష్ణ
సెక్రటరీ
వికాస్ టాలెంట్ ఎడ్యుకేషనల్ సొసైటీ

కూన వేణుగోపాల రావు
Rtd. Joint Director of Agriculture
డైరెక్టర్, వికాస్ టాలెంట్ ఎడ్యుకేషనల్ సొసైటీ

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉప్పాడ రమేష్
ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రంగోయి, పలాస మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

జె. నాగమణి PS, HM	ఆర్. లక్ష్మణరావు	పి. రమేష్	
పి. కిషోర్	టి. మహేంద్రనాథ	బి. ప్రతాప్ కుమార్	కె. శోభన్‌బాబు
సంతోషిణి పండా	ఎ. శ్యామ్ సుందర్		

MPUP స్కూల్
URK పురం, వజ్రపుకొత్తూరు మండలం.

ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
బి. భాస్కరరావు
ప్రధానోపాధ్యాయులు,
మరియు ఉపాధ్యాయ సిబ్బంది,
మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్, అరసవల్లి.


ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
ఉపాధ్యాయ
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ
శుభాకాంక్షలు
పేడాడ
విద్యాసంస్థలు
ఇజ్జువరం,
నౌపడా ఆర్.ఎస్, టెక్కలి.


ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
ఉపాధ్యాయ
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ
శుభాకాంక్షలు
UTF
పోలాకి మండల శాఖ,
పోలాకి మండలం


ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
మీ..
శ్రేయోభిలాషి
నందిగాం.


ఉపాధ్యాయ
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి
ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ
శుభాకాంక్షలు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ ఐక్య
ఉపాధ్యాయ ఫెడరేషన్
UTF
వజ్రపుకొత్తూరు మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
HAPPY
Teacher's
DAY
ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు
బి. సీతారాము
ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు
G.T.W.A.H స్కూల్, బుడంబో,
మందస మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
దుంపల చిన్నాజీ వర్మ
ప్రిన్సిపాల్,
ఎ.పి. మోడల్ స్కూల్, సోంపేట.

ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు,
తోటి ఉపాధ్యాయులకు,
శ్రేయోభిలాషులకు,
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
తలగాన హేమారావు
ప్రధానోపాధ్యాయులు,
ఉపాధ్యాయులు,
మరియు పాఠశాల సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
నగరంపల్లి, వజ్రపుకొత్తూరు మండలం

ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
బి. వరలక్ష్మి
HM, MPUP స్కూల్,
కవిటి

ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
సమాజ దిక్సూచిలుగా
బావి, భవిష్యత్తు
తరాలను తీర్చి దిద్దే
ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు
సి.వి. సూర్యనారాయణ
చౌదరి నరసింహ
లండ బాబురావు
కె. మోహన్‌రావు
కె. వెంకటరావు
ఎం.పి.పి స్కూల్
కర్లిపాలెం,
సోంపేట మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
సమాజ దిక్సూచిలుగా
బావి, భవిష్యత్తు
తరాలను తీర్చి దిద్దే
ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు
శ్రీ రొణంకి శంకరరావు
PS., H.M
శ్రీమతి బెండి లక్ష్మీ
SGT
శ్రీమతి బి. రజని కుమారి
SGT
శ్రీ ఎస్. భాస్కరరావు
SGT
శ్రీ పి. పాపారావు
SGT
మోడల్
ప్రైమరీ స్కూల్
బ్రాహ్మణతర్లా,
పలాస మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
HAPPY
Teacher's
DAY
ఉపాధ్యాయ
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ
శుభాకాంక్షలు
సి.హెచ్. దేవదత్తానంద్
ప్రధానోపాధ్యాయులు,
మరియు ఉపాధ్యాయ సిబ్బంది,
PSNM మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్,
కొన్నవీధి, శ్రీకాకుళం.

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన

- కెజిబివిల్లో మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక కార్యాచరణ
- బడి బయట పిల్లలను గుర్తించేందుకు చర్యలు
- ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సకాలంలో ప్రభుత్వ సాయం
- సమగ్ర శిక్ష ఎపిసి డా. ఎస్.శశిభూషణ్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తునట్లు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శశిభూషణ్ చెప్పారు. పిఎంశ్రీ, మన బడి-మన భవిష్యత్ పథకాల ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు సమకూర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కెజిబివిల్లో పది, ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి, వారిని పాఠశాలలకు పంపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులను చక్కని పౌరులుగా తీర్చిదిద్దడం కన్నా సంతృప్తినిచ్చే విషయం మరొకటి ఉండదన్నారు. ఉపాధ్యాయులు కష్టపడి, అంకితభావంతో పనిచేస్తే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 'ప్రజాశక్తి' ఇంటర్వ్యూలో పలు అంశాలను వెల్లడించారు.

? జిల్లాలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

ప్రజాప్రతినిధుల సిఫార్సులు, పేరెంట్-టీచర్స్ సమావేశాల్లో వస్తున్న వినతుల ఆధారంగా ఆయా పాఠశాల్లో ప్రధానమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం. మౌలిక సౌకర్యాల కల్పనకు అవసరమైన నిధుల కోసం అంచనాలు రూపొందించి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నాం. ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల ఆధారంగా ప్రాధాన్యతా క్రమంలో పాఠశాలలకు తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, ఇతర ముఖ్యమైన పనులను చేపడుతున్నాం.

? జిల్లాలో ఎన్ని కస్తూరిబాగాంధీ విద్యాలయాలు (కెజిబివి) ఉన్నాయి? వాటిలో ప్రవేశాలు ఎలా ఉన్నాయి?

జిల్లాలో 25 కెజిబివిలు ఉన్నాయి. వాటిలో 6,900 సీట్లు భర్తీ అయ్యాయి. ఆరు నుంచి పదో తరగతి వరకు సీట్లు భర్తీ అవుతున్నా, ఇంటర్ విద్యలో కొన్ని ఖాళీలు ఉండిపోతున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల పుట్టగొడుగుల్లా రావడం, ప్రవేశాల కోసం యాజమాన్యాలు సిబ్బందిని ఇళ్లకే పంపించడంతో, తల్లిదండ్రులు కొంత అటువైపు ఆకర్షితులవుతున్నారు.

? కెజిబివిల్లో సీట్ల కోసం విపరీతమైన డిమాండ్ నెలకొనడం వెనుక కారణాలు ఏమని భావిస్తున్నారు?

కెజిబివిల్లో పది, ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణతాపరంగా మంచి ఫలితాలు వస్తుండడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు అంతా ఆకర్షితులవుతున్నారు. కోటబొమ్మాళి, మెళియాపుట్టి, సంతబొమ్మాళి, సోంపేట కెజిబివిలు ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో గార, జి.సిగడాం, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఏకంగా తొమ్మిది కెజిబివిల్లో శతశాతం ఫలితాలు వచ్చాయి. దీంతోపాటు మెనూ ప్రకారం మంచి పౌష్టికాహారం, విద్యార్థినులకు కెజిబివిల్లో భద్రత ఉంటుందన్న భరోసా వంటి కారణాలతో ప్రవేశాల కోసం తీవ్రమైన పోటీ ఉందని భావిస్తున్నాం.

? పది, ఇంటర్‌లో మంచి ఫలితాల కోసం ఏమైనా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నారా?

కెజిబివిల్లో విజయపథం పేరుతో శనివారం, సోమవారం మినహా అన్ని రోజులూ పరీక్షలు నిర్వహిస్తున్నాం. ప్రతిరోజూ సాయంత్రం నాలుగు నుంచి ఐదు వరకు విద్యాశక్తి పేరుతో పలు సబ్జెక్టులను విద్యార్థులకు బోధిస్తున్నాం. ప్రతిరోజూ ఉదయం 7.20 గంటల నుంచి 8.15 గంటల వరకు స్లిప్ టెస్టులను నిర్వహిస్తున్నాం.

? కెజిబివిల్లో మంచి ఫలితాల సాధనకు, విద్యార్థులకు మెనూ అమలు విషయంలో ఎటువంటి పర్యవేక్షణ చేపడుతున్నారు?

కెజిబివి విద్యార్థినులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా నాతో సహా సెక్టోరియల్ అధికారులు, గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారులు నిరంతరం కెజిబివిలను తనిఖీ చేస్తున్నాం. మెనూ విషయంలో ఛార్టు ప్రకారం అమలయ్యేలా చూస్తున్నాం.

? జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందిస్తున్న ప్రభుత్వపరమైన సహాయ సహకారాలు ఏమిటి?

జిల్లాలోని 30 మండలాల్లో 5,931 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉన్నారు. వీరికి ట్రాన్స్‌పోర్టు ఛార్జీల కింద ఏడాదికి రూ.ఆరు వేలు, ఎస్కార్ట్ అలవెన్స్ రూపంలో మరో రూ.ఆరు వేలను ప్రభుత్వం అందిస్తోంది. వీటితోపాటు ఏడాదికి గర్ల్ స్టైఫండ్ కింద రూ.200, పాఠశాల స్థాయిలో పిల్లల్లో ఇంటికే పరిమితమైన వారికి ఏడాదికి రూ.మూడు వేలను ప్రభుత్వం అందిస్తోంది.

? బడి బయట పిల్లను ఏమైనా గుర్తించారా? వారిని మళ్లీ పాఠశాలల్లో చేర్పించే చర్యలు చేపడుతున్నారా?

జిల్లాలో సుమారు రెండు వేల మంది వరకు బాలల వివరాలు తెలియడం లేదు. దీనిపై ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పిల్లలు వేరే బడికి వెళ్లారా, ఏకంగా పాఠశాల మానేశారా వంటి వివరాలను సేకరిస్తున్నాం. కొంతమంది వలస వెళ్లే అవకాశం ఉన్నందున ఆ దిశగా వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాం.

? ఉపాధ్యాయ దినోత్సవం నేపథ్యంలో ఉపాధ్యాయులకు మీరిచ్చే సందేశం ఏమిటి?

సమగ్ర శిక్ష ఎపిసిగా చేరకముందు ముంచంగిపుట్టి, వంగర పాలకొండ, శ్రీకాకుళం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకునిగా, తర్వాత శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకునిగా చేశాను. విద్యార్థుల భవిష్యత్ కోసం పనిచేయడం కన్నా సంతృప్తినిచ్చే విషయం మరొకటి ఉండదు. పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం. వారు మరింత కష్టపడి పనిచేసి మంచి ఫలితాలు వచ్చేందుకు కృషి చేయాలి.

టీచర్ల నెత్తిన సంస్కరణల గుదిబండ

ప్రజాశక్తి - టెక్కలి

ప్రభుత్వ విద్యారంగంలో తీసుకువచ్చిన సంస్కరణలను అమలు చేసే క్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల నెత్తిన గుదిబండగా వారు భావిస్తున్నారు. విద్యారంగంలో చేపట్టిన సంస్కరనలు అమలు చేసే నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న ఏకపక్ష నిర్ణయంపై ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి. తరగతి గదిలో విద్యాబోధన చేసేందుకు అవకాశం కల్పించేలేనివిధంగా చేపట్టిన సంస్కరణలు అమలు చేసి కత్తిమీద సాములా ఉండడంతో ఉపాధ్యాయ సంఘాలు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ విద్య అందరికీ అందుబాటులో ఉంచి ఉపాధ్యాయులకు వెసులుబాటు కల్పించకపోవడంపై వారు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసే ప్రతి ఒక్క సంక్షేమ పథకం అమలుకు జవాబుదారీతనం ఉండాలనే ఉద్దేశాన్ని అమలు చేస్తూ... డిజిటల్ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఉపాధ్యాయుల యాప్‌ల భారం పడింది. ఇందు కోసం ప్రభుత్వం ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంచే లీప్ యాప్ వినియోగం నిర్వహణ అమలు చేసే ఉపాధ్యాయులకు గుదిబండగా మారింది.

యాప్‌ల భారం

ప్రభుత్వ విద్యారంగాన్ని డిజిటలైజేషన్ క్రమంలో విద్యాశాఖ రూపొందించిన లీప్ యాప్ ద్వారానే ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలు నిర్వహణలో భాగంగా యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాలి. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పటిష్టంగా అమలు చేస్తూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కోసం వచ్చే విద్యార్థులకు పౌష్టికాహారం అందివ్వాలనే ఉద్దేశంతో సరఫరా చేసే సన్నబియ్యం ఎంతవచ్చింది, ఎంత అవసరం ఎంతవచ్చింది, గుడ్లు చిక్కీలు, ఎన్ని సరఫరా చేశారు... వీటిలో నాణ్యత ఉందా? లేదా? అనే విషయాన్ని యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. రోజూ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? లేదా? అనే విషయాన్నీ రోజువారీ పదార్థాల వారీగా ఫొటోలు తీసి వాటినీ యాప్‌లోనే అప్‌లోడ్ చేయాలి. అదే విధంగా విద్యామిత్ర పథకం ద్వారా విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులు, బూట్లు, బ్యాగ్‌లు సరఫరా, విద్యార్థులకు అందించారా? లేదా? అనే దానిపై స్పష్టత కోసం తరగతి వారీగా ప్రతి విద్యార్థీ పేరు, తల్లిదండ్రుల పేరు, ఆధార,



విద్యార్థికి కేటాయించే ఐడి నంబరు ఇవన్నీ యాప్‌లో నమోదు చేయాలి. అదే విధంగా ఏటా నూతనంగా పాఠశాలల్లో చేరే విద్యార్థికి కేటాయించే ఆడ్మిషన్ల నమోదు కూడా యాప్ ద్వారానే చేపట్టాలి. ఇవన్నీ పాఠాలు బోధించే ఉపాధ్యాయుడే చేపట్టాలి. ఒకపక్క తరగతి నిర్వహణ, మరోపక్క పాఠశాల నిర్వహణ, దీనికి తోడు యాప్‌ల నిర్వహణ వంటివి చేపట్టడంతో పనిభారం అధికమవుతుంది.

ఇదిలా ఉండగా, యాప్‌ల్లో ఆప్‌లోడ్ చేసే క్రమంలో నిర్ధిష్ట సమయాల్లోనే చేపట్టాలని ఆదేశాలు ఉన్నాయి. కొన్ని సమయాల్లో నెట్‌వర్క్ అందుబాటులో లేకపోవడం వంటి వాటివల్ల మరింత ఒత్తిడికి గురవుతున్నారు. ఉపాధ్యాయుల హాజరుతో పాటు ఉపాధ్యాయునికి సంబంధించిన ప్రతి ఒక్క విషయమూ యాప్‌లోనే పొందుపరిచి ఉండడం, వాటిని వినియోగించే నేపథ్యంలో నెట్‌వర్క్ అందుబాటులో లేకపోవడంతో ఉపాధ్యాయుల బాధలు వర్ణనాతీతం. చాలావరకు ప్రభుత్వ పాఠశాలల్లో నాలుగో తరగతిఉద్యోగులు లేకపోవడంతో ఈ భారమంతా ఉపాధ్యాయులపైనే పడుతుంది.

పరీక్షల సమయంలో...

తాజాగా పరీక్షలు నిర్వహణలో జవాబుదారీతనం ఉండాలనే ఉద్దేశం విద్యార్థులు రాసే పరీక్షలకు సంబంధించిన జవాబుపత్రాలన్నీ ఒకే దగ్గర ఉండాలనే ఉద్దేశంతో ఒక్కో విద్యార్థికి పుస్తకాలను అందించింది.

వీటిలోనే విద్యార్థికి సంబంధించిన ఐడి నంబరు పొందుపర్చి విద్యార్థి రాసే జవాబుపత్రాలను మూల్యాంకన చేపట్టి ఒక్కో అంశానికి కేటాయించిన మార్కులపై విద్యార్థితో సమీక్షించి ఉపాధ్యాయుని అభిప్రాయాన్ని ఆ పుస్తకంలో పొందుపరిచి వాటి అన్నింటినీ ఫొటోలు తీసి యాప్‌లో నమోదు చేయాలి. వీటి నిర్వహణ ఉపాధ్యాయులకు తలకుమించిన భారంగా మారింది. పాఠశాలల సమయంలోనే జవాబుపత్రాలు మూల్యాంకనం చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో సిలబస్‌లు పూర్తిచేయలేని పరిస్థితి ఉంది. ఉపాధ్యాయుల బోధనకు అవకాశం లేకుండా విద్యాశాఖాధికారులు తీసుకున్న నిర్ణయాలు వారిపై భారంగా మారుతుంది. దీనిపై ఉపాధ్యాయులు, సంఘాలు ప్రభుత్వం, విద్యాశాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంపై ఉపాధ్యాయులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం విద్యాశాఖాధికారులు దృష్టి సారించి యాప్‌ల భారాన్ని తగ్గించాలని కోరుతున్నారు.

బోధనేతర పనులు వద్దు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ఉపాధ్యాయ వృత్తి సేవాభావంతో కూడినది. కాలక్రమంలో అన్ని వృత్తుల్లానే ఇది ఒక వృత్తిగా మారింది. ప్రభుత్వాలు ఉపాధ్యాయ వృత్తిపై గౌరవం పెంచాలి. బోధన అభ్యసనాన్ని ప్రేరేపించేదిగా తర్ఫీదుగా ఉండాలి. మార్కుల కోసం, ర్యాంకుల కోసం తర్ఫీదు ఇచ్చే విధంగా బోధన ఉండకూడదు. అది నేడు కొరవడుతోంది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం ఉపాధ్యాయులపై బోధన కాకుండా ఊపిరిసలపని విధంగా బోధనేతర కార్యక్రమాలు రుద్దుతోంది. ఉపాధ్యాయులను తరగతికి పరిమితం చేయాలి. ప్రస్తుతం తీసుకొస్తున్న యాప్‌లు తగ్గించాలి. ఉపాధ్యాయు లను సమాజం గుర్తించే విధంగా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలి. ఉత్తమ ఉపాధ్యాయుడు కోసం దరఖాస్తు పెట్టుకునే విధానం సరికాదు.

- బలివాడ ధనుంజయరావు,
రాష్ట్ర అధ్యక్షులు,
ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయుల సంఘం



జాతీయ విద్యా విధానం - సమస్యలు, ప్రత్యామ్నాయాలు

కె.ఎస్ లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీ

నూతన విద్యా విధానం- 2020 విద్యా వ్యాపారానికి అనుమతిస్తుంది. ఈ విధానం విద్యా వ్యాపారం రద్దు కోసం ఎటువంటి ప్రతిపాదనా చేయలేదు. ఆపైన ప్రభుత్వ విధులను ప్రైవేటు యాజమాన్యాలకు ధారాదత్తం చేసే ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం విధానాలను విస్తరించాలని ప్రతిపాదిస్తుంది. కార్పొరేట్ పెట్టుబడులను, విదేశీ పెట్టుబడులను విద్యారంగంలోకి ఆకర్షించాలని, విశ్వవిద్యాలయాలు తమ నిధులను తామే సమకూర్చుకోవాలని, అందుకోసం విద్యార్థుల ఫీజులు పెంచాలని నూతన విద్యా విధానం- 2020 ప్రతిపాదిస్తుంది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలి. విద్యారంగంలో ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్య విధానాలను రద్దు చేయాలి. విద్యను వ్యాపారానికి దూరంగా ప్రభుత్వ రంగంలో విస్తరించాలి.

విద్యకు నిధులు కేటాయింపు

విద్యారంగానికి జిడిపిలో ఆరు శాతం కేటాయిస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలి. వ్యక్తులు కుటుంబాలు చేసే ప్రైవేట్ ఖర్చులు ఇందులో గణించరాదు. కేంద్ర బడ్జెట్లో కనీసం 10 శాతం విద్యకు కేటాయించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాశాఖ ద్వారా కనీసం 20 శాతం, సంక్షేమ శాఖ ద్వారా కనీసం 10 శాతం విద్యకు కేటాయించాలి. ప్రభుత్వం నిధులను ప్రభుత్వ సంస్థల ద్వారానే ఖర్చు చేయాలి. కేజీ నుండి పీజీ పరిశోధన స్థాయి వరకు ఉచిత విద్య అందించాలి.

విద్యాహక్కు

నూతన విద్యా విధానం-2020 రాజ్యాంగపరంగా విద్య హక్కును 6- 14 సంవత్సరాల వయో పరిమితి నుంచి 3- 18 సంవత్సరాల వయో పరిమితికి విస్తరించే ప్రతిపాదన చేయలేదు. విద్య హక్కు చట్టాన్ని సెకండరీ విద్యకు విస్తరించడం గురించి మాత్రమే ప్రతిపాదించింది. 18వ యేట వరకు విద్యను బాలలు ప్రాథమిక హక్కుగా గుర్తించాలి. ఆ మేరకు రాజ్యాంగంలో 21 అధికారాన్ని సవరించాలి. పూర్వ ప్రాథమిక విద్య, ఎలిమెంటరీ విద్య, సెకండరీ విద్య, హయ్యర్ సెకండరీ విద్య, ఉచితంగా కామన్ స్కూల్ విధానం ద్వారా సమాన ప్రమాణాలతో అందరికీ అందించాలి. పదవ తరగతి తర్వాత ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ, ఒకేషనల్ కోర్సుల్లో ఏదో ఒక దానిలో విద్యార్థి చదువు కొనసాగించేటట్లు చూడాలి.

ప్రీ ప్రైమరీ విద్య

నూతన విద్యా విధానం-2020లో ప్రతిపాదించినట్లు అంగన్వాడీల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందించడం సాధ్యమయ్యే విషయం కాదు. అంగన్వాడీలు అందుకు స్థాపించబడలేదు. అంగన్వాడీలను పాఠశాల ఆవరణలోకి మార్చినా వచ్చే ప్రయోజనం స్వల్పమే. అంతేకాకుండా పూర్వ ప్రాథమిక వయోపరిమితిని 3- 5 సంవత్సరాలు అనికాక 4- 5 సంవత్సరాల పేర్కొనడం నూతన విద్యా విధానం-2020లో ఉన్న మరొక సమస్య. 3-5 సంవత్సరాల వయోపరిమితి బాలలకు ప్రమాణాలు గల పూర్వ ప్రాథమిక విద్య అందించడానికి పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయిని పర్యవేక్షణ కింద నడిచే శిశు సంరక్షణ, విద్యా కేంద్రాలే (ఇసిసిఇ) సరైనవి. అందుకని 3- 5 వయోపరిమితిని బాలలకు తగిన వాస్తవీకరణ చట్టం ద్వారా విద్యా, ఆహార, సంరక్షణ హక్కులు గ్యారంటీ చేయాలి.

ప్రైమరీ విద్య

తక్కువ మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలను మూసివేయాలని, విలీనం చేయాలని నూతన విద్యా విధానం-2020 చేసిన ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలి. వందశాతం నమోదు, వంద శాతం నిలుపుదలకు అవసరమైన విద్యార్థి మద్దతు చర్యలను ముందుగా తీసుకోవాలి. చట్టాలను ఉల్లంఘిస్తున్న ప్రైవేటు పాఠశాలలను సందర్భాన్ని బట్టి మూసివేయడం గాని, స్వాధీనం చేసుకోవడంగాని చేయాలి. ఈ రెండు చర్యలు తరువాత మాత్రమే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల నికర నమోదుపై సరైన అంచనాలకు రావడం సాధ్యమవుతుందనే విషయం గుర్తించాలి. 1, 3, 5 కిలోమీటర్ల కనిష్ట దూర నిబంధనలను తప్పక పాటించాలి. అటువంటి హామీని నూతన విద్యా విధానం-2020 ఇవ్వలేదు. ఎస్సీ, ఎస్టీ కాలనీల పాఠశాలల విషయంలో, రహదారుల సమస్య ఉన్న సందర్భాల్లోనూ మినహాయింపులు కొనసాగించాలి. ప్రాథమిక పాఠశాలలో మెరుగైన విద్యా ప్రమాణాల కోసం 20:1 విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తిని అమలుచేయాలి. నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలు మూసివేత, విద్యార్థి మద్దతు చర్యల ద్వారా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నమోదు పెరగడం, 20:1 ద్వారా ఉపాధ్యాయులు పెరిగితే ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు అనే పరిస్థితి ఏర్పడగలదు. అంతేగాని తరగతికి ఒక ఉపాధ్యాయుని కోసం పాఠశాలలు వీలినం చేయడం సరైన పరిష్కారం కాదు.

డిటెన్షన్ పాలసీ

6వ తరగతి నుంచే డిటెన్షన్ పాలసీని అమలు చేయాలని నూతన విద్యా విధానం-2020 ప్రతిపాదిస్తుంది. ప్రాథమిక పాఠశాలలను సరిగా నిర్వహించకపోవడం వలన 6వ తరగతితో బడుగు, బలహీన వర్గాల బాలలు పెద్దఎత్తున పరీక్షలు ఫెయిల్ అవుతారు. పాఠశాలల పరిస్థితులు మెరుగుపరచటానికి బదులు అవకాశాలు కల్పించినా, సామాజిక కారణాల వలన చాలామంది అందుకోలేరని నూతన విద్యా విధానం-2020 ప్రకటిస్తూ తన మనువాద కులతత్వాన్ని బయటపెట్టుకుంది. 6వ తరగతిలో అర్హత పరీక్షలు, సమర్థత (అప్టిట్యూడ్) పరీక్షలు పెట్టి తప్పిన వారికి కౌన్సెలింగ్ ఇప్పించి మరీ సాధారణ విద్య నుండి నైపుణ్య విద్యకు పంపాలని ఈ నూతన విద్యా విధానం-2020 సూచనప్రాయంగా ప్రతిపాదిస్తుంది. ఈ ఆలోచనను, ప్రతిపాదనలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. నాన్ డిటెన్షన్ విధానాన్ని 10వ తరగతి వరకు కొనసాగించాలి. 'విద్యార్థి పరీక్ష తప్పడు, విద్యా వ్యవస్థే పరీక్ష తప్పుతుంది' అనే విషయాన్ని ముందుగా గుర్తించాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన వసతులు కల్పించి తగినంత మంది ఉపాధ్యాయులను నియమించాలి. ప్రతి బాలుడు, బాలిక విజయం సాధించేటట్లు చేసే బాధ్యత ప్రభుత్వానిది, ఉపాధ్యాయులది అని విద్యా విధానకర్తలు గుర్తించాలి.

రెండు స్థాయిల విద్య

నూతన విద్యా విధానం-2020లో ప్రతిపాదించబడిన 'పాఠశాలలో రెండు స్థాయిల విద్య' లెవెల్-ఎ, లెవెల్-బి అనే విధానాన్ని విడనాడాలి. 10వ తరగతి వరకు విద్యార్థులందరికీ ఒకే రకమైన విద్య అందించాలి. గణితం, ఆంగ్లం, విజ్ఞాన శాస్త్రం అనే అధ్యయన విషయాలలో అఖిల భారత స్థాయిలో సిలబస్ రూపొందించే ఆలోచన విడనాడాలి. పాఠశాల సిలబస్ ఆయా రాష్ట్రాల ప్రజలు, ప్రభుత్వాలు నిర్ణయించుకునే స్వేచ్ఛ ఉండాలి. పాఠశాల పాఠ్యప్రణాళికను అఖిల భారత స్థాయిలో కేంద్రీకరించడం ఫెడరల్ సూత్రాలకు విరుద్ధమైంది.

రిజర్వేషన్లు

నూతన విద్యా విధానం-2020లో రిజర్వేషన్ల గురించి ఎటువంటి ప్రస్తావనా చేయలేదు. రిజర్వేషన్లు కొనసాగుతాయని విద్యావిధానం స్పష్టమైన ప్రకటన చేయాలి. అంతేకాక ప్రైవేటు విద్యా సంస్థలలో కూడా రిజర్వేషన్లు అమలుచేయాలి. ఇప్పుడు ఉన్న స్టైఫండ్లు, స్కాలర్షిప్పులు, ప్రభుత్వ విద్యా సంస్థలలో 'సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సులకు రీయింబర్స్మెంట్ మరియు నసతి సౌకర్యం కొనసాగుతాయని నూతన విద్యా విధానం- 2020 ప్రకటించలేదు. ఈ రక్షణ, అనుకూల చర్యలు (అఫెర్మేటివ్ మెజర్స్) కొనసాగించడమే గాక విస్తరించాలి.

ఉన్నత విద్యావకాశాలు

నూతన విద్యా విధానం-2020 ఉన్నత విద్యావకాశాలు చాలా పరిమితంగా ఉన్నాయని (అందరూ 23.6 శాతం, ఎస్సీ : 18.5 శాతం, ఎస్టీ:13.3 శాతం) అంగీకరిస్తూనే కొత్తగా కళాశాలలు, విశ్వవిద్యాలయాలు పెట్టేది లేదని ప్రకటిస్తుంది. 2021-22 నాటికి సంబంధిత వయో పరిమితితో నమోదు 30 శాతం చేయాలనే చాల తక్కువ స్థాయి లక్ష్యాన్ని నిర్దేశిస్తుంది. దీనిని కూడా దూరవిద్య ద్వారా సాధించాలని ప్రతిపాదించింది. ప్రభుత్వాల ఆర్థిక శక్తి పెరుగుతున్నకొద్దీ ఉన్నత విద్యావకాశాలు పెంచాలనే భారత రాజ్యాంగం 41 అధికరణం నిర్దేశాన్ని నూతన విద్యా విధానం-2020 పట్టించుకోలేదు. ప్రభుత్వం ఉన్నత విద్య విస్తరణ వ్యతిరేక ఆలోచనలు విరమించాలి. అవసరమైన కళాశాలలు, విశ్వవిద్యాలయాలు స్థాపించాలి. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒక విశ్వవిద్యాలయం స్థాపించాలి. జిల్లాలో ఉన్న ఉన్నత విద్యాసంస్థలన్నింటిని ఆ విశ్వవిద్యాలయ పరిధిలోకి తీసుకురావాలి. విశ్వవిద్యాలయానికి అవసరమైన నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించాలి. విశ్వవిద్యాలయాలకు పూర్తి స్వయం ప్రతిపత్తి కల్పించాలి. విశ్వవిద్యాలయాలు ప్రజలకు, విశ్వమేధావి వర్గానికి జవాబుదారిగా ఉండే విధానం తీసుకురావాలి.

అధికార కేంద్రీకరణ

నూతన విద్యా విధానం - 2020 ప్రతిపాదించిన అఖిల భారత విద్యా సర్వీసు ఆలోచనలను విరమంచాలి. నియంత్రణలో ఉండే అటువంటి అధికారుల ద్వారా రాష్ట్రాల విద్యా వ్యవస్థలను పరిపాలించాలనే ఆలోచనలను విరమించాలి. రాష్ట్రాలకు ఫెడరల్ హక్కులు, విశ్వవిద్యాలయాలకు స్వయం ప్రతిపత్తి మౌలికమైన విషయాలు, వాటిని భగ్నం చేసే అన్ని ప్రయత్నాలు విరమించాలి.

దూరవిద్య

నూతన విద్యా విధానం-2020 నైపుణ్య విద్యకు (స్కిల్ ఎడ్యుకేషన్) దూరవిద్య (డిస్టెన్స్ అండ్ ఓపెన్ ఎడ్యుకేషన్)కు అలాగే విద్యారంగంలో సమాచార సాంకేతికత (ఐసిటి)కు విపరీతమైన ప్రాధాన్యత ఇచ్చింది. ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి వత్తి విద్యల గురించిగాని, పాలిటెక్నిక్ వంటి, వొకేషనల్ కోర్సులు, ఐటిఐల గురించి గాని, వాటి విస్తరణ, అభివృద్ధి గురించి గాని, నూతన విద్యా విధానం -2020 ఏమీ మాట్లాడలేదు. ఇటువంటి నియత విద్యా సంస్థలను నిర్లక్ష్యం చేసి అనియత పద్ధతులలో ఎటువంటి విలువలేని, ఎటువంటి ప్రమాణాలూ గీటురాయి లేని నైపుణ్య విద్య గురించి ఈ నూతన విద్యా విధానం-2020 పదేపదే నొక్కి వక్కాణించింది. ఈ నైపుణ్య విద్య వైపు బడుగు బలహీన వర్గాల వారిని పేదలను దారి మళ్లించడమే లక్ష్యమా అనిపిస్తుంది. ఈ నైపుణ్య విద్య ఆలోచనలను విరమించాలి. నియత వృత్తి విద్యలను పటిష్టపరచటం, విస్తరించడం, అవసరమైనన్ని వైవిధ్య కోర్సులను ప్రవేశపెట్టడం అవసరం. నూతన విద్యా విధానం-2020 ఒక వైపు ఫీజుల పెంపుదలను ప్రతిపాదిస్తుంది. రెండవ వైపు కొత్త కళాశాలలను, విశ్వవిద్యాలయాలను తెరిచేది లేదని చెబుతోంది. ఆపైన దూరవిద్యను పెద్ద ఎత్తున విస్తరించాలని ప్రతిపాదిస్తోంది. ఇవన్నీ పేదలకు, దళితులకు నష్టదాయకమైన ప్రతిపాదనలే. విద్య కొనుగోలు చేయగలిగే వారికే నియత విద్య, కొనుగోలు చేయలేని వారికి (సు)దూరవిద్య అనే ఆలోచన ఈ నూతన విద్యా విధానం-2020లో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ప్రతిపాదలను వెనక్కి తీసుకోవాలి. విద్యార్థుల డిమాండ్ మేరకు ప్రభుత్వ రంగంలో క్రొత్తగా కళాశాలలు, విశ్వవిద్యాలయాలు స్థాపించి దూరవిద్య పద్ధతిని పరిమితంగానే ఉపయోగించాలి.

భాషా విషయం

నూతన విద్యా విధానం 2020 మాతృభాషా మాధ్యమం అన్నింటికంటే ఉన్నతమైనదని అంగీకరిస్తూనే ప్రజలు అడుగుతున్నారు కాబట్టి 6వ తరగతి నుంచి ఆంగ్ల మాధ్యమాన్నే అమలు జరపాలని ప్రతిపాదిస్తుంది. 5వ తరగతి వరకు కూడా ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కోరుకుంటే మాతృభాష లేదా ప్రాంతీయ భాషా మాధ్యమాలు అమలు చేయవచ్చని 'ఉదారంగా' వెసులుబాటు కల్పించింది. పార్లమెంటులో తీర్మానం చేసి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నింటిలో మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని చట్టం చేస్తే ఎవరూ ఆంగ్ల మాధ్యమాన్ని అడగరు. ఆంగ్లాన్ని 1వ తరగతి నుంచే సమర్థవంతంగా బోధిస్తే ఆంగ్ల మాధ్యమంలో చదివిన దానికంటే ఆంగ్లం బాగా వస్తుంది. ప్రభుత్వం ముందుగా ఆంగ్ల భాష బానిసత్వం నుంచి బయటపడాలి. అలాగే ఈ నూతన విద్యా విధానం-2020 సంస్కృతం అన్ని భాషల అభివృద్ధికి సహాయం చేసిందని ప్రకటిస్తుంది. ఇది చరిత్ర విరుద్ధమైన విషయం. సంస్కృతం ఆధిపత్యం కాలంలో ప్రజల భాషలు అణగారిపోయాయి అన్నది వాస్తవం. ఈ నూతన విద్యా విధానం-2020 ఇటు ఆంగ్లాన్ని, అటు సంస్కృతాన్ని ముందుకు తీసుకువచ్చి ప్రజల భాషలకు గోరీ కడుతుంది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలి. మాతృభాషా మాధ్యమాన్ని అత్యున్నత స్థాయి వరకు అమలు చేయాలి. ఆంగ్లాన్ని సమర్థవంతంగా బోధించాలి. సంస్కృతాన్ని విశ్వవిద్యాలయ పరిధిలో పరిశోధన ప్రయోజనాల కోసం కొనసాగించాలి.

స్ఫూర్తి ప్రదాత డాక్టర్ సర్వేపల్లి

'దేశాన్ని తీర్చిదిద్దే మేధావులు ఉపాధ్యాయులే' అని నమ్మే మంచి ఉపాధ్యాయులు, గొప్ప తత్వవేత్త, రాజకీయ నాయకుడు అయిన 'భారతరత్న' సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి నేడు. భావితరానికి పునాది వేసే భవిత శిల్పులు ఉపాధ్యాయులు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడంలో కీలకపాత్ర పోషిస్తారు. ఉపాధ్యాయుల బోధనా విధానం, విద్యార్థులను మలిచే తీరు వారి భవితవ్యాన్ని నిర్ణయిస్తాయి. వ్యక్తిత్వ వికాసంతో బాలల్లో మానవతా విలువలు పెంపొందించేందుకు బోధనా విధానమే కీలకం. అందుకే భారతదేశంలో గురువును సాక్షాత్తూ దేవుళ్లతో పోల్చి పూజించారు. విద్యార్థుల జీవితాల్లో జ్ఞానజ్యోతులను వెలిగించే గురువులకు మనదేశంలో ప్రత్యేక స్థానాన్ని కల్పించారు. దానిలో భాగమే సెప్టెంబర్ 5న జరుపుకొనే ఉపాధ్యాయ దినోత్సవం.

ప్రజాశక్తి - శ్రీకాకుళం

భావితరానికి పునాది వేసే భవిత శిల్పులు ఉపాధ్యాయులు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడంలో కీలకపాత్ర పోషిస్తారు. ఉపాధ్యాయుల బోధనావిధానం, విద్యార్థులను మలిచేతీరు వారి భవితవ్యాన్ని నిర్ణయిస్తాయి. వ్యక్తిత్వ వికాసంతో బాలల్లో మానవతా విలువలు పెంపొందించేందుకు బోధనా విధానమే కీలకం. అందుకే భారతదేశంలో గురువును సాక్షాత్తూ దేవుళ్లతో పోల్చి పూజించారు. విద్యార్థుల జీవితాల్లో జ్ఞానజ్యోతులను వెలిగించే గురువులకు మనదేశంలో ప్రత్యేక స్థానాన్ని కల్పించారు. దానిలో భాగమే సెప్టెంబర్ 5న జరుపుకొనే ఉపాధ్యాయ దినోత్సవం.

'దేశాన్ని తీర్చిదిద్దే మేధావులు ఉపాధ్యాయులే' అని నమ్మే మంచి ఉపాధ్యాయులు, గొప్ప తత్వవేత్త, రాజకీయ నాయకుడు అయిన 'భారతరత్న' సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి నేడు. ఆయన స్వతంత్ర భారతదేశానికి మొట్టమొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి. మద్రాస్ ప్రెసిడెన్సీలోని తిరుత్తణిలో సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మ దంపతులకు సెప్టెంబర్ 5, 1888న రాధాకృష్ణన్ జన్మించారు. అతి సాధారణ బ్రాహ్మణ కుటుంబం. తండ్రి ఓ జమిందారు వద్ద చిన్న ఉద్యోగం. తిరుత్తణిలోని ప్రైమరీ బోర్డు హైస్కూల్‌లో 1893లో ప్రాథమిక విద్య ప్రారంభమయ్యింది. చదువుంటే ప్రాణంగా భావించిన రాధాకృష్ణన్ ఎన్నికష్టాలు ఎదురైనా చదువుపట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శించలేదు. పేద కుటుంబం కావడం వలన విద్యాభ్యాసం చాలావరకు ఉపకారవేతనాలపైనే కొనసాగింది. ప్రాథమిక విద్య ముగియగానే తిరుపతిలోని హెర్మన్స్‌బర్గ్ ఎవాంజెలికల్ లూథరన్ మిషన్ స్కూల్‌లో ఉన్నతవిద్య కొనసాగింది. అనంతరం మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసారు. 21 సంవత్సరాల వయస్సులోనే మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో వేదాంత శాఖలో అసిస్టెంట్ లెక్చరర్‌గా పనిచేశారు. ఆ సమయంలోనే ఆయన భారతీయ తత్త్వశాస్త్రాలపై ఎన్నో రచనలు చేసారు. ఆయా రచనలు ఎందరినో ప్రభావితం చేసాయి. తత్వశాస్త్రంలో ఆయన ప్రతిభను గుర్తించిన మైసూరు విశ్వవిద్యాలయంవారు తమ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా నియమించారు. విద్యార్థులు ఆయన బోధనను ఎంతో శ్రద్ధతో వినేవారట. తర్వాత రవీంద్రనాథ్ ఠాగూర్ కోరిక మేరకు కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్య పదవిని చేపట్టాలని నిశ్చయించుకొన్నారు. తమ అధ్యాపకునికి వీడ్కోలు చెప్పడానికి వచ్చిన విద్యార్థులు రైల్వేస్టేషన్ దాకా రాధాకృష్ణన్‌ను జట్కాబండిపై ఎక్కించుకొని స్వయంగా బండిని లాక్కొని వెళ్ళిన సంఘటన విద్యార్థులకు తమ గురువు రాధాకృష్ణన్‌పై గల ప్రేమ, గౌరవాన్ని తెలియజేస్తుంది. కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా ఉన్నప్పుడు 'భారతీయ తత్వశాస్త్రం' అనే గ్రంథాన్ని రచించారు. ఇది అనేకమంది విదేశీ పండితుల ప్రశంసలు పొందింది. "మీరు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ తీసుకుంటే మీకు మరింత గొప్ప పేరొచ్చేది" అని ఒక మిత్రుడు అంటే, బదులుగా డాక్టర్ సర్వేపల్లి "నేను ఆక్షఫర్డ్‌కు వెళ్ళితే అధ్యాపకుడిగానే వెళతాను, విద్యార్థిగా వెళ్లను" అని అన్నారు. అంతటి దేశభక్తి,



స్వదేశీ విశ్వవిద్యాలయాల పట్ల అంత గౌరవం, ఆత్మాభిమానం. అలా అన్న ఆరేళ్ల తర్వాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటి వారి ఆహ్వానంపై తత్వ శాస్త్రంపై ఉపన్యాసాలిచ్చేందుకు వెళ్ళారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, అమెరికా దేశాలలో ఉపన్యాసాలిచ్చి మాతృదేశానికి పేరుతెచ్చారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆంధ్రా యూనివర్సిటి వైస్‌ఛాన్సలర్‌గా 1931 నుంచి 1936 వరకూ పనిచేశారు. 1939లో పండిట్ మదన్ మోహన్ మాలవ్య కోరిక మేరకు బనారస్ హిందూ యూనివర్సిటి ఛాన్సలర్‌గా 1948 సంవత్సరం జనవరి వరకూ పనిచేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత డాక్టర్ సర్వేపల్లి యునెస్కో ప్రతినిధిగా 1952 వరకూ పనిచేశారు. 1952లో భారతదేశ ప్రథమ ఉపరాష్ట్రపతిగా, తర్వాత దేశ రెండవ రాష్ట్రపతిగా 1962 నుంచి 1967 వరకూ పనిచేసి మంచి రాజనీతిజ్ఞుతిడిగా పేరుపొందారు.

1962 సంవత్సరంలో కొందరు మిత్రులు డాక్టర్ సర్వేపల్లి పుట్టినరోజు జరపడానికి ఆయన దగ్గరకు వచ్చిపుడు ఆయన దానిని సున్నితంగా తిరస్కరిస్తూ 'నా పుట్టిన రోజు వేరుగా జరిపే బదులు దానిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరిపితే నేను ఎంతో గర్విస్తానని' చెప్పి ఉపాధ్యాయ వృత్తిపట్ల తన ప్రేమను చాటారు. 1962 నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన సర్వేపల్లి జన్మదినాన్ని ప్రభుత్వం అధికారికంగా భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. 'గురుపూజోత్సవం' పేరుతో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం సంప్రదాయంగా మారింది.

భారతీయ తత్వశాస్త్రాన్ని ఆంగ్లంలో విదేశాలకు పరిచయం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి. పుస్తకాలు కొనే ఖర్చు భరించలేక, ఉచితంగా లభించిన పుస్తకాలకు అనువుగా డిగ్రీలో తత్వ శాస్త్రాన్ని ఎంచుకొన్న ఆయన, అందులోనే అంతర్జాతీయ ఖ్యాతి పొందే రచనలు చేయడం విశేషం. కేవలం 20 ఏళ్ల వయసులో ఎంఎ డిగ్రీ కోసం ఆయన రాసిన పరిశోధనాత్మక వ్యాసం 'ది ఎథిక్స్ ఆఫ్ ద వేదాంత అండ్ ఇట్స్ మెటాఫిజికల్ ప్రిసపోజిషన్స్' పుస్తకంగా వెలువడింది. మైసూరు విశ్వవిద్యాలయంలో ఉండగా తొలిపుస్తకం 'ద ఫిలాసఫీ ఆఫ్ రవీంద్రనాథ్ ఠాగూర్' రాశారు. దేశీయ, అంతర్జాతీయ పత్రికలల్లో ఎన్నో వ్యాసాలు రాశారు. ఉపనిషత్తులు, భగవద్గీత వంటి భారతీయ వేదాంత, తత్వగ్రంథాల సారాంశాన్ని ఆంగ్లంలో పరిచయం చేస్తూ రచనలు చేశారు. ఆయన రాసిన 'ద రీజిన్ ఆఫ్ రెలీజియన్ ఇన్ కాంటెంపరరీ ఫిలాసఫీ', 'యాన్ ఐడియలిస్టిక్ వ్యూ ఆఫ్ లైఫ్', ది ఫిలాసఫీ ఆఫ్ ఉపనిషద్స్', 'ఈస్ట్రన్ రెలీజియన్ అండ్ వెస్ట్రన్ థాట్స్', ' ద దమ్మపద', 'రికవరీ ఆఫ్ ఫైత్' పుస్తకాలు అంతర్జాతీయంగా పేరొందాయి. మనదేశ అత్యున్నత పురస్కారమైన 'భారతరత్న'తో సహా ప్రతిష్టాత్మకమైన 'నైట్‌హుడ్', 'ఆర్డర్ ఆఫ్ మెరిట్', 'జర్మన్ పీస్‌ప్రైజ్', 'టెంపుల్‌టన్ ప్రైజ్' వంటి అవార్డులు ఎన్నో అందుకున్నారు. బహుమతిగా వచ్చే సొమ్మును సైతం విద్యావ్యాప్తికే అందించడం విశేషం. అలా ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటిలో డాక్టర్ సర్వేపల్లి పేరిట ఉపకారవేతనాన్ని ఇప్పటికీ ఇస్తున్నారు. రాష్ట్రపతిగా ఉన్నప్పుడు తనకు లభించే వేతనంలో కేవలం రూ.2500 మాత్రమే తీసుకొని మిగిలిన సొమ్మును ప్రధాని విపత్తు నిధికి విరాళమిచ్చేవారు. డాక్టర్ కె.ఎం.మున్షీతో కలిసి 'భారతీయ విద్యాభవన్'ను స్థాపించారు. మానవ జీవితంలో మంచిని పెంచాలని, ఉత్తమ సమాజాన్ని రూపొందించాలని, మతాన్ని సరిగా అర్థం చేసుకోవాలని బోధించారు. మానవుల్లో మమతానురాగాలను పెంచే దిశగా ప్రపంచం కృషి చేయాలన్నారు. అహింసా విధానాన్ని అనుసరించడం ద్వారా ప్రపంచ దేశాలలో శాంతిని పెంచవచ్చునన్నారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కీర్తి వైభవాలకు మరొక తార్కాణం అనన్యసామాన్యమైనది. అనితర సాధ్యమైనది. యావత్ ప్రపంచంలో ఏ శాస్త్రజ్ఞునికీ, ఏ మహామేధావికి, ఏ తత్వవేత్తకు, ఏ రాజనీతిజ్ఞునికీ దక్కని అరుదైన గౌరవం సర్వేపల్లికి దక్కింది. ప్రపంచ దేశాలలో ప్రసిద్ధిచెందిన 152 విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించడం ఆయన ప్రజ్ఞాప్రతిభా విశేషాలకు ప్రతీకలు. రాజ్యసభ అధ్యక్షుడిగా డాక్టర్ సర్వేపల్లి సభను నిర్వహించిన తీరు రాజకీయ నాయకుల మన్ననలను పొందింది. సభామర్యాదలకుగానీ, అధ్యక్షస్థాన గౌరవాలకు ఏమాత్రం భంగం వాటిల్లకుండా సభుల్య కోపతాపాలకు, ఆవేశపూరిత ప్రవర్తనలకు అవకాశం కల్పించకుండా, హాస్యపు చెణుకులతో మృదువైన మందలింపులతో సభా కార్యక్రమాలు నిర్వహించి ఎంతోమంది 'పార్లమెంటేరియన్ల' ప్రశంసలు పొందారు. దేశాధ్యక్షునిగా తనదైన ముద్రవేశారు. అవసరమైనప్పుడు ప్రభుత్వ విధానాలను అతి నిశితంగా, తీవ్రంగా విమర్శించడంలో వెనుకాడలేదు. పేరుకుపోతున్న అవినీతిని, జాతీయ వనరుల దుర్వినియోగాన్ని అభిశంసించారు. 1967 లో పదవీ విరమణ చేసి శేష జీవితాన్ని మద్రాసులో గడిపారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1975 ఏప్రిల్ 17న తుదిశ్వాస విడిచారు.

విద్యా, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక క్షేత్రాలలో డాక్టర్ సర్వేపల్లి పోషించిన పాత్ర దేశనికే ఒక చుక్కాని వంటిది. మహా మనీషి, మహోన్నతుడు, మహోపాధ్యాయుని జన్మదినమైన సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా పరిగణించడం అత్యంత సమంజసం. అదే ఆయనకు వినమ్రంగా మనం అర్పించే నివాళి.

ఉపాధ్యాయుడు సమాజాన్ని అర్థం చేసుకోవాలి

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పినట్లు జాతిని తీర్చిదిద్దే శిల్పులు ఉపాధ్యాయులు. నేడు మారుతున్న కాలానికి అణుగుణంగా ఉపాధ్యాయలోకం సమాజాన్ని అర్థంచేసుకోవాలి. తదనుగుణంగా తను కూడా చైతన్యం పొందాలి. ఉపాధ్యాయుడంటే ఉత్త పాఠం చెప్పేవాడుకాదు. మార్పునకు అతడొక ప్రయోగశాల. సమాజ మార్పునకు ఉపాధ్యాయుడే కీలకం. అందుకే అతను వేసే ప్రతి అడుగు, ప్రతిచూపు, అతని ఆలోచనలధారలను సమాజం గమనిస్తూ ఉంటుంది. ఆచరించేందుకు ప్రయత్నం చేస్తుంది. ఆధిపత్య భావజాల సంస్కృతి హెచ్చుమీరిన ఈ రోజుల్లో నేడు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే బడుగు బలహీన వర్గాల బాలలకు సమాజం పట్ల ఖచ్చితమైన అభిప్రాయాలు ఉండేట్లు బోధన సాగాలి. మంచి పౌరులుగా ఎదిగేందుకు మనం కృషిచేయాలి. నేటి సామాజిక పరిస్థితులను గమనించి ఉపాధ్యాయ వృత్తిని ప్రేమలో ముంచి తీయకపోతే బడులే మూసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. కేవలం ఉద్యోగవృత్తి మీదనే ప్రేమకాదు పిల్లల మీద, తరగతి గదిమీద, పాఠశాల మీద అట్టడుగున ఉన్న అణగారిన వర్గాలమీద ప్రేమ ఉండాలి. అలా లేకపోతే ఉపాధ్యాయుని ఉనికి కూడా భంగమే. బెత్తం పట్టుకోవడమంటే ఉపాధ్యాయుని అపజయానికి ప్రతీక. నేటి కాలంలో చదువుచెప్పటం అంటే ఒకపొరపైకి మరొక పొరను ఎక్కించడం వంటిది. మన సమాజం ఆర్థిక, సామాజిక అసమానత పొరలతో నిండిఉంది. చదువుంటేనే సమాజాన్ని చైతన్యపరిచేది.

మారుతున్న కాలంతోపాటు ఉపాధ్యాయుడూ మారాలి. అసలు మారుతున్నకాలాన్ని, విధానాలను అంచనా వేయలేనివాడు భూత, భవిష్యత్ కాలాన్ని ఊహించలేడు. ప్రపంచీకరణ నేపథ్యంలో విద్య అంగడి సరుకుగా మారిన నేటి తరుణంలో విద్యావ్యవస్థలో విచ్ఛిన్నకర ధోరణులు ప్రవేశించాయి. పాఠశాలల్లో గ్రంథాలయాలు, ఆట స్థలాలు, ప్రయోగశాలలు, తరగతి గదులు ఉంటేనే ఉపాధ్యాయుడు తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగలుగుతాడు. సరియైన వసతులు కల్పించకుండా విద్యాప్రమాణాల పతనానికి ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరిగాదు. ఇప్పటికే దిగజారిపోయిన విద్యాప్రమాణాలపై ప్రభుత్వాలు దృష్టిపెట్టకపోతే టీచర్లను మొక్కుబడిగా సత్కరించే రోజుగానే ఉపాధ్యాయ దినోత్సవం మిగిలిపోయే ప్రమాదం ఉందని పాలకవర్గాలు గుర్తుంచుకోవాలి.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

సమాజ దిక్సూచీలుగా బావి, భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

మజ్జి మదన్ మోహన్
APTF జిల్లా అధ్యక్షులు

APTF
జిల్లా శాఖ, శ్రీకాకుళం జిల్లా.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

Happy Teacher's Day

బొడ్డేపల్లి మోహనరావు
సీనియర్
ఐక్య ఉపాధ్యాయ ఉద్యమ నేత,
ఆమదాలవలస.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

పైల సంజయ్ కుమార్
స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్)
ZPH స్కూల్, బాతుపురం,
వజ్రపుకొత్తూరు మండలం.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

Happy Teacher's Day

ALPHA GEN SCHOOL

ప్రపంచ పౌరులను తీర్చిదిద్దే వేదిక

ఆల్ఫా జెన్ స్కూల్
అక్కవరం, టెక్కలి,
శ్రీకాకుళం.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

సాప మన్మధరావు
స్కూల్ అసిస్టెంట్
జెడ్.పి.హెచ్ స్కూల్,
చిన్నబాడాం, పలాస మండలం.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
UTF మండల శాఖ
కవిటి మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

శ్రీమతి ఎస్. పద్మజ
ప్రిన్సిపాల్,
డా॥ బి.ఆర్. అంబేద్కర్ పాఠశాల,
మరియు జూనియర్ కాలేజ్,
ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం జిల్లా.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు

ఆపస్
(ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం)
కవిటి మండల శాఖ.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

సమాజ శ్రేయస్సే ధ్యేయంగా విద్యార్థులను
భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే నిర్మాణాత్మక
అగ్రగణ్యులైన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులందరకీ
గురుపూజోత్సవ శుభాకాంక్షలు

కె. హరిబాబు, హెచ్.ఎం
ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రుల కమిటీ
ZPH స్కూల్, గోవిందపురం, వజ్రపుకొత్తూరు మండలం.

బళ్ల చిట్టిబాబు
యు.టి.ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్,
స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్,
ZPH స్కూల్, హుకుంపేట,
వజ్రపుకొత్తూరు మండలం.

బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

మెట్ట మోహన్‌రావు
మండల U.T.F వ్యవస్థాపక సభ్యులు,
P.S.,HM,
M.P.P స్కూల్, హుకుంపేట,
వజ్రపుకొత్తూరు మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రేపటి సమాజాన్ని నేటి తరగతి గదుల్లో తీర్చి దిద్దుతూ
ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు,
పాఠశాల సిబ్బందికి శుభాకాంక్షలు

Happy Teacher's Day

తారకేశ్వర పండా
ప్రధానోపాధ్యాయులు,
ఉపాధ్యాయులు, సిబ్బంది
మరియు పాఠశాల యాజమాన్య కమిటీ,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (బాలికలు)
బ్రాహ్మణతర్ల, పలాస మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

RCM
RCM ST. ANTHONY'S
ENGLISH MEDIUM HIGH SCHOOL
Motto "Love and Service"

D.G.M
REV. FR. DOMINIC THUMMA
E-mail : rcmschooltkl@gmail.com
Kodandarama Street, Tekkali - 532 201, Phone: 08945 - 244220

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

APTF
(1938)
మండల శాఖ,
కవిటి మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు

యాగాటి చిన్నం నాయుడు
MA., B.Ed, ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రుల కమిటీ
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కాశీబుగ్గ, పలాస మండలం.